www.vaarthavedhikasurya.com

PRGI.NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి YADADRI BHUVANAGIRI | సంపుటి: 1 VOLUME : 1 | సంచిక: 329 ISSUE : 329 | శనివారం, 25 ఏప్రిల్, 2026 SATURDAY, APRIL 25, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి EDITOR : POLOJU SRINIVASA CHARY | పేజీలు: 8 PAGES : 8 | వెల: 5-00 RS : 5-00 |
|---|---|---|---|---|---|---|

## అణ్వాయుధాలు ప్రయోగించం

- సంప్రదాయ దాడులతోనే ఇరాన్‌ను నాశనం చేస్తాం
- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

2 లో..



## హుగ్లీ నదిలో విహరించిన మోదీ..





కోల్‌కతా: ప్రధాని మోదీ శుక్రవారం హుగ్లీ నదిలో విహరించారు. ఓ కెమెరాతో ఆయన ఆ నదిలో విహరిస్తూ కొన్ని ఫోటోలు తీశారు. గంగా నదికి ఆయన పూజలు కూడా చేశారు. ఏప్రిల్ 29న రెండో దఫా ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆయన బెంగాలీ నావికులతో కాసేపు గడిపారు. వారి డిమాండ్లను ఆయన అడిగి తెలుసుకున్నారు. బోటులో షికారు చేస్తూ ప్రధాని మోదీ తన చేతిలో ఉన్న కెమెరాతో ఫోటోలు తీశారు. ఎక్స్ అకౌంట్‌లో ఫోటోలు షేర్ చేశారు. బెంగాలీలకు గంగా నది ఓ ప్రత్యేక స్థానం అని, బెంగాలీ ఆత్మలో గంగా నది ప్రవహిస్తుందని అంటారని, ఆ పవిత్ర నది ఈ దేశ నాగరికత స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని అన్నారు. ఇవాళ ఉదయం కోల్‌కతాలోని హుగ్లీ నది తీరంలో కొంత సమయం వెచ్చించానన్నారు.



## ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ అంత్యక్రియలు పూర్తి!

వరంగల్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 24:

ఆర్టీసీ సమ్మె రెండో రోజు ఆత్మహత్యాయత్నానికి పాల్పడి కన్నుమూసిన కోల శంకర్‌గౌడ్ అంత్యక్రియలు పూర్తయ్యాయి. అడుగడుగునా పోలీసుల నిర్బంధం కొనసాగగా ముత్తోజిపేటలో తీవ్ర ఉద్రిక్తతల నడుమ శంకర్ గౌడ్‌కు కుటుంబసభ్యులు, ఆర్టీసీ ఉద్యోగులు కన్నీటి నివాళి అర్పించారు. ఆర్టీసీ ఉద్యోగుల డిమాండ్ల సాధనకు, కాంగ్రెస్ ప్రభుత్వంలో చలనం తీసుకు వచ్చేందుకు ప్రాణాలు అర్పించిన ఆయనకు వీడ్కోలు పలికేందుకు జనం భారీగా తరలివచ్చారు. శంకర్ గౌడ్ అమర్‌రహే నినాదాలతో.. కళాకారుల ఆటపాటలతో అంతిమయాత్ర సాగింది. నర్సంపేట డిపోలో డ్రైవర్‌గా పని చేస్తున్న కోల శంకర్ గౌడ్ గురువారం సమ్మెలో పాల్గొని.. ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నారు. ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన ఆయన్ను తొలుత నర్సంపేట ఆస్పత్రికి, ఆపై వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. 80 శాతం కాలిన గాయాలతో శంకర్ గౌడ్ పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌కు తరలించాలనుకున్నారు. కానీ, దురదృష్టవశాత్తూ ఆయన మార్గమధ్యలోనే మరణించారు. శుక్రవారం ఉదయం శంకర్‌గౌడ్ మృతదేహాన్ని ముత్తోజిపేటకు తీసుకొచ్చిన పోలీసులు.. కుటుంబానికి అప్పగించారు. అయితే.. ప్రభుత్వ వైఖరితోనే శంకర్ గౌడ్ ఆత్మహత్య చేసుకున్నారని ఆర్టీసీ జేఏసీ నేతలు ఆయన మృతదేహాన్ని నర్సంపేట డిపో వద్దకు తీసుకెళ్లాలని భావించారు. బీజేపీ ఎంపీ బండి సంజయ్, ఆర్టీసీ నాయకుల ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. దాంతో, ముత్తోజిపేటలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. చివరకు ఆర్టీసీ జేఏసీ నేతలతో పోలీసులు మంతనాలు జరిపి.. అంత్యక్రియలు పూర్తి చేశారు.



## ప్రభుత్వంతో ఆర్టీసీ జేఏసీ చర్చలు సఫలం

- నేటి ఉదయం నుంచే రోడ్డెక్కనున్న బస్సులు
- డిప్యూటీ సీఎం భట్టి ఆధ్వర్యంలో జరిగిన చర్చలు కొలిక్కి
- ప్రధానంగా 3 కీలక డిమాండ్లపైనే కొనసాగిన సందిగ్ధత
- ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, పీఆర్సీపై సుదీర్ఘ చర్చలు
- ఆర్థిక అంశాలతో కూడుకున్నది అయినందున సమయం కావాలని కోరిన మంత్రులు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 24:

ప్రభుత్వంతో ఆర్టీసీ జేఏసీ నేతల చర్చలు ఫలించాయి. దాదాపు 7 గంటలుగా కొనసాగిన చర్చలు కొలిక్కి వచ్చాయి. ఆర్టీసీ జేఏసీ నేతల డిమాండ్లకు సానుకూలంగా స్పందించారు మంత్రులు. 2026 ఏప్రిల్ 24న సెక్రటేరియట్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో జరిగిన చర్చలు కొలిక్కి రావడంతో ఏప్రిల్ 25న ఫస్ట్ షిప్టు నుంచి బస్సులు రోడ్డెక్కనున్నాయి. ఆర్టీసీ జేఏసీ నేతలతో చర్చల్లో భాగంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ పాల్గొన్నారు. జేఏసీ నేతల డిమాండ్లకు మంత్రులు సానుకూలంగా స్పందించారు. మొత్తం 32 డిమాండ్లలో ముందు నుంచీ 29 డిమాండ్లకు ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తూ వచ్చింది. మూడు కీలక డిమాండ్లపైనే సందిగ్ధత కొనసాగుతూ వచ్చింది. ముఖ్యంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, పీఆర్సీ అంశాలపైనే సుదీర్ఘ చర్చలు జరిగాయి. పీఆర్సీ బకాయిలు వెంటనే విడుదల చేయాలని జేఏసీ నేతలు పట్టు బట్టారు. ఆర్థిక అంశాలతో మిగతా 2లో..



## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయండి

2

- అధికారులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలు

## తెలంగాణలో ఏడుగురు ఐపీఎస్‌ల బదిలీలు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 24:




రాష్ట్రంలో ఏడుగురు ఐపీఎస్‌లను బదిలీలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సీనియర్ ఐపీఎస్‌లు శిఖాగోయల్, దేవేంద్ర సింగ్ చౌహన్, షాహనాజ్ ఖాసిం, డాక్టర్ తరుణ్ జోషి, అవినాష్ మోహంతి, బి.సుమతి, కార్తికేయను ప్రభుత్వం బదిలీ చేసింది. విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో డీజీగా ఉన్న శిఖా గోయల్‌ను పోలీస్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా బదిలీ చేస్తూ సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు పూర్తిస్థాయి అదనపు బాధ్యతలు అప్పగించింది. అడిషనల్ డీజీపీగా పనిచేస్తున్న దేవేంద్ర సింగ్ చౌహన్‌ను విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో డీజీగా బదిలీ చేసింది. డ్రగ్స్ కంట్రోల్ డీజీగా పనిచేస్తున్న షాహనాజ్ ఖాసీంను మల్టీజోన్ -2 ఐజీపీగా నియమించింది, ఏసీబీలో డైరెక్టర్‌గా పనిచేస్తున్న తరుణ్ జోషిని ఫ్యూచర్ సిటీ పోలీసు కమిషనర్‌గా, ఎస్ఐబీ ఐజీపీగా పనిచేస్తున్న సుమతిని మల్కాజిగిరి పోలీస్ కమిషనర్‌గా, ఇంటెలిజెన్స్‌లో ఐజీగా పనిచేస్తున్న కార్తికేయను పూర్తిస్థా ఐజీపీగా నియమించింది.

## ఆమ్ ఆద్మీ పార్టీకి భారీ షాక్

- బీజేపీ గూటికి రాఘవ్ చద్దా
- చద్దాతో పాటు ఏడుగురు ఎంపీలు 'ఆప్'కి రాజీనామా
- రాజ్యసభలోని ఆప్ ఎంపీలలో 2/3వంతు మంది బీజేపీలో చేరుతారని వ్యాఖ్య
- పదవుల తొలగింపు, అవమానాల వల్లే పార్టీని వీడుతున్నట్లు నేతల అసంతృప్తి

2 లో..





## పంటల కొనుగోలు భారాన్ని రాష్ట్రాలపై మోపొద్దు

2 లో..

- కేంద్రాన్ని కోరిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు




## పేటీఎంకు ఆర్బీఐ షాక్

- పేమెంట్స్ బ్యాంక్ లైసెన్స్ రద్దు చేసిన ఆర్బీఐ

న్యూఢిల్లీ: ప్రముఖ ఫిన్‌టెక్ సంస్థ పేటీఎంకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గట్టి షాకిచ్చింది. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్ లైసెన్స్‌ను రద్దు చేసింది. బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్ కింద ఇకపై కార్యకలాపాలను తక్షణమే నిలిపివేయాలని ఆదేశించింది. ఇప్పటికే గత కొంతకాలంగా ఈ బ్యాంక్‌పై ఆర్బీఐ కఠిన చర్యలు తీసుకుంటూ వస్తోన్న సంగతి తెలిసిందే. కొత్త కస్టమర్లను చేర్చుకోవడం, డిపాజిట్లు స్వీకరరించడం వంటి కార్యకలాపాలపై ముందుగానే నిషేధం విధించింది. 2022లో ప్రారంభమైన ఈ నియంత్రణ చర్యలు.. 2024లో మరింత కఠినంగా మారాయి. డిపాజిటర్లు, ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా బ్యాంక్ మేనేజ్‌మెంట్ వ్యవహరిస్తోందని, పేమెంట్స్ బ్యాంక్ లైసెన్స్‌ను నిబంధనలను అనుసరించడం లేదని ఆర్బీఐ తెలిపింది. ఇలాంటి పరిస్థితుల్లో బ్యాంక్‌ను కొనసాగించడం వల్ల ప్రయోజనం లేదని తేల్చిన ఆర్బీఐ.. లైసెన్స్‌ను రద్దు చేసింది. బ్యాంకింగ్ సేవల మిగతా 2లో..

## తెలంగాణలో మావోయిస్టు పార్టీ అధ్యాయం ముగిసింది

- రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి
- ప్రజల సంరక్షణలో పోలీసుల సేవలు ఎంతో కీలకం
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

2 లో..





## నాదెండ్ల కుటుంబానికి కేటీఆర్ పరామర్శ

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 24:

ఉమ్మడి ఏపీ మాజీ సీఎం నాదెండ్ల భాసర్‌రావు మృతి పట్ల బీఆర్ఎస్ వరిం గ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ఇటీవల కన్నుమూసిన భాసర్‌రావు నివాసానికి వెళ్లిన కేటీఆర్.. ఆయన మిగతా 2లో..

సంపుటి: 1 సంచిక: 329 వార్త వేదిక సూర్య శనివారం, 25 ఏప్రిల్, 2026

# తెలంగాణలో మావోయిస్టు పార్టీ అధ్యాయం ముగిసింది..

రాష్ట్రంలో మావోయిస్టు పార్టీ అధ్యాయం ముగిసిందని రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి అన్నారు.
తెలంగాణలో మావోయిస్టు పార్టీ అధ్యాయం ముగిసింది..
ప్రజల సంరక్షణలో పోలీసుల సేవలు ఎంతో కీలకం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



రాజన్న సిరిసిల్ల, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 24:

రాష్ట్రంలో మావోయిస్టు పార్టీ అధ్యాయం ముగిసిందని రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో రూ.2.50కోట్లతో ఎకరం 10 గుంటల స్థలంలో ఆధునిక హంగులతో నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణానికి డీజీపీ బీ శివధర్‌రెడ్డి, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితేతో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డీజీపీ బీ శివధర్‌రెడ్డి మాట్లాడుతూ.. మావోయిజం అంతమైందని స్పష్టం చేశారు. 1995-96 సంవత్సరంలో కరీంనగర్‌లో ట్రైనింగ్‌లో ఉన్న సమయంలో ఈప్రాంతంలో తిరిగానన్నారు. సిరిసిల్ల, వేములవాడ ప్రాంతంలో జనశక్తి నక్సలైట్లు ఉండేవారని, మానాల ప్రాంతంలో మావోయిస్టులు ఉండేవారన్నారు. రుద్రంగి ప్రాంతంలో పోలీసులు కూడా కష్టంగా తిరిగే పరిస్థితి ఉండేదని గుర్తుచేశారు. 2004 తరువాత చాలా వరకు మార్పులు వచ్చాయన్నారు. ప్రస్తుతం రాష్ట్ర పోలీసింగ్‌లో నూతన మార్పులు తీసుకువస్తామని వెల్లడించారు. ప్రజల కేంద్రంగానే సేవలు అందించేలా పోలీసులకు శిక్షణ ఇస్తామని, అదే స్థాయిలో విస్తృత సేవలు అందిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించేవారు సీటుబెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు తమ కోసం.. తమ కుటుంబ సంక్షేమం కోసం హెల్మెట్ ధరించాలని పేర్కొన్నారు. హత్యలు, ఇతర కారణాలతో రాష్ట్రంలో ఎక్కువ మరణాలు జరగడం లేదని, రోడ్డు ప్రమాదాల్లోనే వేలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారని వివరించారు. ద్విచక్ర వాహనదారులు ఇంటి నుంచి బయటకు వచ్చిన తర్వాత తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. పౌరులు బాగుంటే రాష్ట్రం.. దేశ అభివృద్ధి సాధ్యమని, ఇందులో భాగంగానే అరైవ్.. అలైవ్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని వెల్లడించారు. వేములవాడ పట్టణంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం ఉన్న నేపథ్యంలో వేములవాడలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, మహిళా పోలీస్ స్టేషన్, అలాగే భీమారంలో పోలీస్ స్టేషన్ మంజూరుకు కృషి చేస్తానని, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తున్నానని తెలిపారు. వేములవాడ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ విశేష కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ అండగా ఉంటున్నారని చెప్పారు.

ప్రజల సంరక్షణలో పోలీసుల సేవలు ఎంతో కీలకమైనవి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. అన్ని సెలవుల్లో వారు విధులు నిర్వర్తిస్తారని పేర్కొన్నారు. ట్రాఫిక్ నియమాలు పాటించేలా పోలీసులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కొనియాడారు. సీఎం రేవంత్‌రెడ్డి హోం శాఖ నిర్వహిస్తూ.. శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు దాడులు చేస్తున్నారని, రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో డీ అడిక్షన్ కౌన్సెలింగ్ కేంద్రం ఇటీవల ప్రారంభించామని గుర్తుచేశారు. అరైవ్.. అలైవ్ కింద అవగాహన కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. తాను కోరిన వెంటనే రుద్రంగికి సీఎం రేవంత్‌రెడ్డి పోలీస్ స్టేషన్ మంజూరు చేశారని వెల్లడించారు. వేములవాడ రాజరాజేశ్వర ఆలయ విస్తరణ పనులు రూ. 150 కోట్లతో కొనసాగుతున్నాయని, మూలవాగుపై మూడో బ్రిడ్జి పనులు చేయిస్తున్నామని, రుద్రంగికి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ మంజూరు అయిందని, కలికోట సూరమ్మ ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. వేములవాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, మహిళా పోలీస్ స్టేషన్ ఇవ్వాలని, అలాగే భీమారంలో పోలీస్ స్టేషన్ ఇవ్వాలని, వేములవాడలో ఆలయ భద్రత సిబ్బంది సంఖ్యను పెంచాలని డీజీపీని కోరారు. రుద్రంగి, భీమారంలో రెవెన్యూ, మండల పరిషత్ భవనాలు ఇస్తానని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధిలో తాను భాగస్వామి కావడం అదృష్టమని పేర్కొన్నారు. కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రజలకు భద్రత.. మెరుగైన సేవలు అందించేందుకు నూతన పోలీస్ స్టేషన్ ఎంతో కీలకమని స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్ నిర్మాణానికి ఎకరం 10 గుంటల స్థలం కేటాయించామని తెలిపారు. జిల్లా పోలీస్ శాఖ, అధికార యంత్రాంగంతో కలిసి ఇటీవల జిల్లాలో గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు, మహాశివరాత్రి జాతర వేడుకలు ప్రశాంతంగా నిర్వహించామని గుర్తుచేశారు. అరైవ్.. అలైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో జనవరిలో జాతీయ భద్రతా మాసోత్సవాలు నిర్వహించామని తెలిపారు. ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ రుద్రంగి పోలీస్ స్టేషన్ పరిధిలో క్రైమ్ రేట్ తక్కువగా ఉందని తెలిపారు. మండల ప్రజల సహకారంతో మండల కేంద్రంలో నేరాల నియంత్రణ కోసం ఇటీవల హైక్వాలిటీ నంబర్ ప్లేట్ ఏర్పాటు కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కోఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మోహన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, ఏఎస్పీ చంద్రయ్య, ఆర్డీవో రాధాబాయి, డీఎస్పీ శ్రీనివాసులు, తహసీల్దారు పుష్పలత, సీఐలు వెంకటేశ్వర్లు, మోతిరామ్, సర్పంచ్ గండి నారాయణ, ఉపసర్పంచ్ మాడిశెట్టి అభిలాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టం లేని గర్భం కొనసాగించాలని బలవంతం చేయలేము: సుప్రీంకోర్టు

- ఏళ్ల బాలిక కేసులో సుప్రీం కీలక వ్యాఖ్యలు.

న్యూఢిల్లీ: ఏడు నెలల గర్భాన్ని తొలగించుకునేందుకు 15 ఏళ్ల బాలికకు అనుమతిస్తూ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇష్టం లేకుండా గర్భం కొనసాగించాలని ఒక మహిళను మరీ ముఖ్యంగా బాలికను బలవంతం చేయలేమని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. అలా బలవంతం చేసే హక్కు ఏ న్యాయస్థానానికి లేదని స్పష్టంచేసింది.



పుట్టబోయే బిడ్డ కంటే గర్భం కొనసాగించే

విషయంలో ఆ మహిళ తీసుకునే నిర్ణయానికే ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. ఇష్టం లేకుండా ఆ బాలిక తన గర్భాన్ని కొనసాగిస్తే అది ఆమె మానసిక ఆరోగ్యం, విద్యావకాశాలు, సామాజిక స్థితిగతులపైనా తీవ్ర ప్రభావం చూపిస్తుంది. ఒక బిడ్డకు జన్మనిచ్చే విషయంలో నిర్ణయం తీసుకునే స్వేచ్ఛ ఆమెకు ఉండాలి. ఒక అవాంఛిత గర్భాన్ని కొనసాగించమని మహిళను ఒత్తిడి చేయడం అంటే.. ఆమె రాజ్యాంగ హక్కులను ఉల్లంఘించడమే అవుతుంది అని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది.

# సెక్యూరిటీ గార్డ్‌పై దాడి.. తీవ్ర గాయాలు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 24:

గచ్చిబౌలి నాన్నక్ రామ్ గూడ లో డీజే ఆపరేటర్ ప్రతాప్ రెడ్డి హంగామా చేసాడు. కారు పార్క్ చేయకూడదు అని చెప్పడంతో బ్యాంక్ సెక్యూరిటీ పై దాడి చేసాడు. శంగా కుడి చేతితో ఎల్బో పంచ్ ఇచ్చాడు. ఎల్బో పంచ్ దెబ్బకు సెక్యూరిటీ గార్డ్ ఘన్సం కుమార్ సదా కింద పడిపోయాడు. అడ్డుకోవడానికి వచ్చిన బ్యాంక్ సిబ్బంది పై దాడికి యత్నం చేసాడు. దాడి దృశ్యాలు సీటీవీలో రికార్డ్ అయ్యాయి. బాధితుడి భార్య రేఖ దేవి గచ్చిబౌలి పోలీసులకు పిర్యాదు చేసింది. దాంతో 118(1) BNS యాక్ట్ కింద కేసు నమోదు చేసారు. బాధితుడు నానక్ రామ్ గూడ స్టార్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. డీజే ఆపరేటర్ పై అటెంప్ట్ మర్డర్ కేసు నమోదు చేయాలని బాధితుల డిమాండ్.

# శంకర గౌడ్ కుటుంబానికి ఉద్యోగం, 10 లక్షలు

వరంగల్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 24:

తెలంగాణ ఆర్టీసీ సమ్మెలో భాగంగా ఆత్మహత్యకు పాల్పడిన డ్రైవర్ కోల శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం తరపున భారీ ఆర్థిక సాయం ప్రకటించారు. వరంగల్ జిల్లా నర్సంపేట మండలం ముత్తోజిపేటలో శంకర్ గౌడ్ మృతదేహానికి నివాళులర్పించిన ఆర్డీవో బాధిత కుటుంబానికి రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. దీంతో పాటు శంకర్ గౌడ్ కుమారుడికి ఆర్టీసీలో ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి తన వ్యక్తిగత తరపున మరో రూ. 5 లక్షల ఆర్థిక సాయాన్ని అందజేస్తామని ప్రకటించి, ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.మరోవైపు, తమ డిమాండ్ల సాధన కోసం ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మె నేటికి మూడో రోజుకు చేరుకుంది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిపోల వద్ద కార్మికులు ధర్నాలు, నిరసన కార్యక్రమాలతో హోరెత్తిస్తున్నారు. ఈ క్రమంలో పలు చోట్ల పోలీసులకు, కార్మికులకు మధ్య ఘర్షణలు జరిగి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి, అనేక మంది కార్మికులను పోలీసులు అరెస్ట్ చేశారు. సమ్మె కారణంగా ప్రజలకు రవాణా ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ప్రైవేట్ మరియు ఎలక్ట్రిక్ బస్సులను ప్రత్యామ్నాయంగా నడుపుతోంది. తాత్కాలిక పద్ధతిన డ్రైవర్లు, కండక్టర్లను నియమించి బస్సు సర్వీసులను కొనసాగిస్తున్నారు.సమ్మెను విరమింపజేసేందుకు ప్రభుత్వం తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. రాష్ట్ర సచివాలయంలో ఉన్నతాధికారుల కమిటీతో ఆర్టీసీ కార్మిక సంఘాల నేతలు రెండో దఫా చర్చలు జరుపుతున్నారు. ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు వికాస్ రాజు, దాన కిషోర్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డిలతో కూడిన ఈ కమిటీ, కార్మికులు లేవనెత్తిన 32 ప్రధాన అంశాలపై చర్చలు జరుగుతున్నాయి.






# ఆమ్ ఆద్మీ పార్టీకి భారీ షాక్

- బీజేపీ గూటికి రాఘవ్ చద్దా
- చద్దాతో పాటు ఏడుగురు ఎంపీలు 'ఆప్'కి రాజీనామా
- రాజ్యసభలోని ఆప్ ఎంపీలలో 2/3వంతు మంది బీజేపీలో చేరుతారని వ్యాఖ్య
- పదవుల తొలగింపు, అవమానాల వల్లే పార్టీని వీడుతున్నట్లు నేతల అసంతృప్తి

ఢిల్లీ, ఏప్రిల్ 24: ఆమ్ ఆద్మీ పార్టీకి భారీ షాక్ తగిలింది. ఆ పార్టీకి రాఘవ్ చద్దా రాజీనామా చేశారు. తాను బీజేపీలో చేరనున్నట్లు చద్దా తెలిపారు. తాను తప్పుడు పార్టీలో ఉన్న సరైన వ్యక్తినంటూ చద్దా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇటీవలే ఆయన్ను పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ నుంచి ఆప్ తొలగించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా రాఘవ్ చద్దాతో సహా ఏడుగురు ఎంపీలు ఆప్ పార్టీకి రాజీనామా చేశారు. రాజీనామా అనంతరం చద్దా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇవాళ(శుక్రవారం)సీనియర్ ఎంపీలు అశోక్ మిట్టల్, సందీప్ పాఠక్‌లతో కలిసి చద్దా మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజ్యసభలోని ఆప్ ఎంపీలలో దాదాపు 2/3 వంతు మంది బీజేపీలోకి చేరుతారని చద్దా అన్నారు. అవినీతిపై పోరాడతామని హామీలతో ఒకప్పుడు ఢిల్లీలో అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ(ఆప్), విలువలతో కూడిన రాజకీయాలకు దూరమవుతోందని ఆయన ఆరోపించారు. బీజేపీలో చేరనున్న వారిలో ఆప్ నేతల్లో హర్భజన్ సింగ్, స్వాతి మాలివాల్ ఉన్నారని చద్దా వెల్లడించారు. తన జీవితంలోని 15 ఏళ్లను ఆమ్ ఆద్మీ పార్టీ (AAP) కోసం అంకితం చేశానని, తాను తప్పుడు పార్టీలో ఉన్న సరైన వ్యక్తిని అన్నారు. తాను పార్టీకి దూరమై ప్రజలకు దగ్గరవుతున్నానని ఆయన అన్నారు.

పదవుల తొలగింపు, అవమానాల వల్లే పార్టీని వీడుతున్నట్లు ఆప్ అసంతృప్త నేతలు ప్రకటించారు. కేజ్రీవాల్‌తో పెరిగిన విభేదాలే ప్రధాన కారణమని, పార్టీ ఇప్పుడు తన సిద్ధాంతాలను కోల్పోయిందని ఆరోపించారు. 2/3 వంతు సభ్యులు కావడంతో పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం నుంచి ఈ ఎంపీలకు ఊరట లభించనుంది. ఏడుగురు ఎంపీల రాజీనామాతో రాజ్యసభలో ఒక్కసారిగా ఆప్ బలం పడిపోయింది. ఆప్ ఎంపీల చేరికతో రాజ్యసభలో బీజేపీ బలం పెరగనుంది. ఆప్ ఎంపీల సామూహిక వలస ఢిల్లీ, పంజాబ్ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. రాజ్యసభలో ఆప్‌నకు 10 మంది ఎంపీలు ఉండగా.. వారిలో మెజార్టీ సభ్యులు(ఏడుగురు) పార్టీకి రాజీనామా చేశారు. రాఘవ్ చద్దాను ఒక పావుగా వాడి తమ పార్టీలో చీలిక తెచ్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆప్ ఆరోపించింది. ఏడుగురు ఎంపీలను తీసుకువస్తే.. మంత్రిని చేస్తామని చద్దాకు కేంద్రమంత్రి అమిత్ షా చెప్పినట్టుగా తమకు సమాచారం ఉందని వ్యాఖ్యలు చేసింది. అయితే ఈ ఆరోపణలన్నీ నిరాధారమైనవని బీజేపీ(BJP) తోసిపుచ్చింది.

# ప్రభుత్వంతో ఆర్టీసీ జేఏసీ చర్చలు సఫలం..

(మొదటి పేజీ తరువాయి)

కూడుకున్నది అయినందున సమయం కావాలని మంత్రులు కోరారు. విడతల వారీగా బకాయిలు చెల్లించనున్నట్లు మంత్రులు ప్రతిపాదించారు. ఇక ఆర్టీసీ విలీనం అంశంపై కమిటీ వేసేందుకు మంత్రుల బృందం ప్రతిపాదించింది. ఈ అంశాలపై దాదాపు మూడు దశలుగా చర్చలు జరిగాయి. జేఏసీ నేతల కీలక డిమాండ్లకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. కార్మికులకు ఇచ్చే బెనిఫిట్స్ దశలవారిగా ఇచ్చేందుకు ఆమోదం తెలిపారు. ఎలక్ట్రిక్ బస్సుల దృష్ట్యా గ్రేటర్ లో ఉద్యోగుల బదిలీ చేపట్టబోమని హామీ ఇచ్చారు మంత్రులు. కారుణ్య నియామకాలను పర్మినెంట్ చేసేందుకు ఓకే చెప్పారు. ప్రభుత్వంలో విలీనానికి ఓకే చెప్పారు. అయితే విలీనం చేస్తే గుర్తింపు ఎన్నికలు, పీఆర్సీ అంశాలు ఉండవని చెప్పారు.

# అణ్వాయుధాలను ప్రయోగించం

వాషింగ్టన్: ప్రస్తుత పశ్చిమాసియా యుద్ధంలో అణ్వాయుధాలు వినియోగించే అవకాశాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొట్టి వేశారు. శ్వేతసౌధంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ అమెరికా జరిపిన సంప్రదాయ దాడులకు ఇరాన్‌కు పూర్తి నష్టం ఏర్పడిందని తెలిపారు. ఈ యుద్ధంలో అణ్వాయుధాలను వాడాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టంచేశారు. తమ దాడులతో ఇరాన్ ఇప్పటికే కుదేలైందన్నారు. అలాంటప్పుడు తాను అణ్వాయుధాన్ని ఎందుకు వా డాలని ప్రశ్నిస్తూ తాము సంప్రదాయ ఆయుధ విధానంలోనే వెళ్తామ ని, అణ్వాయుధం లేకుండా దానిని నాశనం చేస్తామని తెలిపారు. అ లాంటి ఆయుధాలను తామే కాదు ఎవరూ వినియోగించరాదని అన్నారు.

# నాదెండ్ల కుటుంబానికి కేటీఆర్ పరామర్శ

(మొదటి పేజీ తరువాయి)

చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాదెండ్ల భాసర్‌రావు కుమారుడు, ఏపీ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ఆయన కుటుంబసభ్యులను కేటీఆర్ పరామర్శించి ధైర్యం చెప్పారు. భాసర్‌రావు ఉమ్మడి రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్రవేశారని, ఆయన మరణం తీరని లోటని పేరొన్నారు. కేటీఆర్ వెంట మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే వివేకానందగౌడ్, నాయకులు కిశోర్‌గౌడ్, తుంగ బాలు, రాఘవ ఉన్నారు.

# పేటీఎంకు షాక్..

(మొదటి పేజీ తరువాయి)

మూసివేతపై హైకోర్టులో దరఖాస్తు చేస్తామని ఆర్‌బీఐ వెల్లడించింది. అయితే బ్యాంక్ వద్ద ఉన్న నిధులు డిపాజిటర్లకు చెల్లించడానికి సరిపోతాయని భరోసా ఇచ్చింది. మొత్తానికి డిజిటల్ ఫైనాన్స్ రంగంలో ఈ పరిణామం పెద్ద షాక్‌గా నిలిచింది. ఈ నేపథ్యంలో వినియోగదారులు, పెట్టుబడిదారులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయండి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 24:

యాసంగిలో ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ధాన్యం కొనుగోళ్లపై సచివాలయంలో ఏర్పా టు చేసిన సమీక్షలో మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 8,500 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించగా.. ఇప్పటి వరకు 5,000 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు వెల్లడించారు. ఇప్పటి వరకు 4 లక్ష ల 89వేల మెట్రిక్ ట న్నుల ధాన్యం కొనుగోలు చేసినట్టు తెలిపారు. పొరుగు రాష్ట్రాల నుంచి అక్రమంగా ధాన్యం తరలిరాకుండా అంతరాష్ట్ర చెక్ పోస్టుల నిఘాను తీవ్రతరం చేస్తున్నామని పేర్కొన్నా రు. ధాన్యానికి చెల్లింపులు ఎప్పటికప్పుడు జరిగేలా పౌరసరఫరాల శాఖ, మార్కెటింగ్ శాఖ, జిల్లా ప్రభుత్వ యంత్రాంగంతో సమ న్వయం చేసుకోవాలని ఆదేశించారు.

# పంటల కొనుగోలు భారాన్ని రాష్ట్రాలపై మోపొద్దు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 24:

పంటల కొనుగోలు భారాన్ని రాష్ట్రాలపై మోపొద్దని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర(ఎంఎస్పీ) ప్రకటించి, పంట లను కొనే బాధ్యతను మాత్రం రాష్ట్రాలపై వేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం తీరుతో రాష్ట్రం పై భారీగా ఆర్థిక భారం పడుతుం దని తెలిపారు. మద్దతు ధర ప్రకటించిన ప్రతి పంట నూ కేంద్రమే కొనుగోలు చేయాలని డి మాండ్ చేశారు. శుక్రవారం సచివాల యంలో వ్యవసాయ శాఖ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, కమిషన్ సభ్యులతోపాటు వర్సిటీ శాస్త్రవేత్తలు, అధికారులతో తుమ్మల సమీక్ష నిర్వహించారు. వానకాలం కోసం డిమాండ్ గల విత్తనాలను మాత్రమే అందుబాటులో ఉం చాలని అధికారులను ఆదేశించారు.

# ఫిలింనగర్లో బెంజ్ కారు బోల్తా..

తీవ్ర ట్రాఫిక్ జామ్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 24:

హైదరాబాద్లోని ఫిలింనగర్ ప్రాంతంలో ఓ లగ్జరీ కారు బోల్తా పడడంతో తీవ్ర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. TG 09 HT 5341 నంబర్ గల MercedesBenz car రోడ్డు మధ్యలో బోల్తా పడింది. ప్రమాదం జరిగిన తర్వాత కారు యజమాని వాహనాన్ని అక్కడికక్కడే వదిలేసి పరారైనట్లు సమాచారం. కారు రోడ్డుపై ఉండటంతో కొంతసేపు వాహనాల రాకపోకలు నిలిచిపోయి భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని ట్రాఫిక్ను సర్దుబాటు చేసారు. అలాగే కారు యజమాని కోసం గాలింపు చేపట్టారు.



# ఉద్యోగరీత్యా బదిలీలు తప్పవు

## తేర్యాల సర్పంచ్ మంత్రి లతా స్వామి


**వార్త వేధిక సూర్య /మోటకొండూర్:**

ఉద్యోగ రీత్యా బదిలీలు తప్పవని తేర్యాల సర్పంచ్ మంత్రి లతా స్వామి అన్నారు. శుక్రవారం వారు తేర్యాలలో గత ఆరు సంవత్సరాలుగా పంచాయతీ కార్యదర్శి గా అంబాల ఉమేష్ పనిచేస్తూ ఇటీవల మండలంలోని ఆబిద్ నగర్ గ్రామానికి బదిలీపై వెళ్లగా ఆయనకు శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులు ప్రజలకు చేరువై ప్రజా సమస్యల పరిష్కారంలో ముందున్నప్పుడే గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శశిధర్ రెడ్డి ఉప సర్పంచ్ బాజ మోహన్, వార్డు సభ్యులు బుంగపట్ల శ్రీను, చిన్నం రమేష్,చామల సక్కుబాయి, ఇంద్రాల అండాలు,కొలనుపాక రమ్య,రేగు రజిత, గ్రామ పెద్దలు జయపాల్ రెడ్డి, మంత్రి యాదయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది రామచందర్, కిష్టయ్య,మల్లేష్, పరశురాములు, రాధ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైఫల్యంతోనే డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మహత్య

- మణికొండలో బిఆర్ఎస్ నాయకుల ఆగ్రహం
- కాళేశ్వరం ప్రాజెక్టుపై రాజకీయ కక్ష సాధింపు ఆపాలని డిమాండ్

**మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 24 ( వార్త వేదిక సూర్య ) :**





ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా కాలయాపన చేస్తూ, వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీఖరును మణికొండ బిఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్లే మనస్తాపానికి గురై డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మహత్య చేసుకున్నారని, ఈ మరణానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని వారు ఆరోపించారు. శుక్రవారం మణికొండలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు శంకర్ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఒక నిమిషం మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 32 డిమాండ్ల పరిష్కారం కోసం కార్మికులు పోరాడుతుంటే, ఐఏఎస్ అధికారుల కమిటీ పేరుతో 4 వారాల గడువు కోరడం సమ్మెను నీరుగార్చడమేనని విమర్శించారు. మృతుని కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే భారీ ఎక్స్‌గ్రేసియా ప్రకటించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో తాగునీరు, సాగునీటి ఎద్దడిపై ఐఎండి హెచ్చరికలు జారీ చేసినా ప్రభుత్వం మొద్దునిద్ర పోతోందని నాయకులు ధ్వజమెత్తారు. ఎల్ నినో ప్రభావంతో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న తరుణంలో కాళేశ్వరం వంటి బృహత్తర ప్రాజెక్టును రాజకీయ కారణాలతో పక్కన పెట్టడం దారుణమని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి వస్తున్న మంచి పేరును చెడగొట్టడమే లక్ష్యంగా మూడు బ్యారేజీలు, 19 రిజర్వాయర్లతో కూడిన ప్రాజెక్టును కమిషన్ల పేరుతో మూడేళ్లుగా పక్కదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. మెడిగడ్డ వద్ద కేవలం 2, 3 పియర్ల సమస్యను పరిష్కరించకుండా విచారణల పేరుతో కాలయాపన చేయడం వల్ల వ్యవస్థ మొత్తం దెబ్బతింటోందని, ఎస్.ఎల్.బీ.సీ సొరంగం కూలిపోవడం ప్రభుత్వ వైఫల్యానికి పరాకాష్ట అని విమర్శించారు. నీటి వనరుల సంరక్షణపై తక్షణ చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అవుతుందని, ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కాలం దగ్గర పడిందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సీతారాం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్ రెడ్డి, అందే లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, యాలాల కిరణ్, భాను చందర్, విజయ లక్ష్మి, బొడ్డు శ్రీధర్, షేక్ ఆరిఫ్, సుమనలిని, బాబు రావు, రాజేంద్ర ప్రసాద్, నూకల మంజు, శ్యామలెట్ రేఖ, చెరుకూరి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# సంపద సృష్టిస్తున్న కార్మికులకు ఉపాధి లేకుండా చేస్తున్న మోడీ ప్రభుత్వం



**ఆత్మకూరు (ఎం), ఏప్రిల్ 24 (వార్త వేదిక సూర్య):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం ఉపాధి హామీ కార్మికులు గ్రామీణ ప్రాంతాల్లో సంపద సృష్టికర్తలగా వ్యవహరిస్తున్నారని అలాంటి సంపద సృష్టికర్తలను ఉపాధి నుండి దూరం చేయడానికి మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ విమర్శించారు. ఇప్పటికైనా ఉపాధి హామీ కార్మికుల పని ప్రదేశంలో మౌలిక వసతులను కల్పించి కార్మికులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆత్మకూరు మండల పరిధిలోని కూరెళ్ల గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించి కార్మికుల సమస్యలను తెసులుకున్న అనంతరం నర్సింహ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ కార్మికులు కేవలం పనులు చేయడం లేదని మౌలిక సదుపాయాల కల్పన ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్నారని తెలిపారు. ఉపాధి హామీ ద్వారా చెరువుల్లో పూడికతీత, గట్ల నిర్మాణము, మట్టి పనులు, రహదారుల నిర్మాణము, కాలువల నిర్మాణము మరియు మొక్కలు నాటడం వంటి పనుల ద్వారా ఉపాధి కూలీలు గ్రామీణ ప్రాంతాల్లో శాశ్వత ఆస్తులను పెంచుతున్నారని తెలిపారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న ఉపాధి హామీ కార్మికులను పనుల నుండి దూరం చేయడానికి మోడీ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దుచేసి విబి - జి రాంజీ చట్టం తెచ్చారని విమర్శించారు. ఇప్పటికైనా పాత చట్టాన్ని కొనసాగించి, ఈ- కేవైసీని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో కార్మికులు ఎర్రటి ఎండకు ఎండుతూ తాగడానికి నీళు లేక, ప్రమాదం జరిగితే మెడికల్ కిట్టు లేక అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇప్పటికైనా పని ప్రదేశం మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఉపాధి హామీ పథకంలో సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి, రోజు కూలీ ఎనిమిది వందల రూపాయలు ఇవ్వాలని, ప్రమాదంలో చనిపోతే 10 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, గాయపడితే కోలుకునే వరకు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వానికి సూచించారు. వీటి సాధన కోసం మే 4 న కూరెళ్ళ గ్రామంలో నిర్వహిస్తున్న మండల స్థాయి సదస్సులో వ్యవసాయ కూలీలు, ఉపాధి హామీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వేముల భిక్షం, మండల కన్వీనర్ తుమ్మలగూడెం యాదయ్య, గ్రామ ఉపసర్పంచ్ హనుమంతుల రమేష్, గ్రామ నాయకులు మరిపల్లి మల్లయ్య, బండ బీరయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ సుధా గాని యాదమ్మ, కార్మికులు నాగమణి, రమణ, నిర్మల, లక్ష్మీనరసమ్మ, మల్లమ్మ, ముత్తమ్మ, సోమమ్మ, సప్నా, బుచ్చమ్మ, పూలమ్మ, పద్మ, కవిత, మాధవి, మంగమ్మ, ఉపేంద్ర, చంద్రమ్మ, సుజాత, సిద్ధమ, లచ్చుమ్మ, నరసమ్మ, పూలమ్మ, సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోపాజి అనంత కిషన్ ఆధ్వర్యంలో కృతజ్ఞత సభ



**సంగారెడ్డి,వార్త వేదిక సూర్య ప్రతినిధి ఏప్రిల్ 24:**

వాసవి కన్యకా పరమేశ్వరి జయంతిని అధికారికంగా ప్రకటించడంతో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోపాజి అనంత కిషన్ ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని ఐబీలో కృతజ్ఞత సభ శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ వనిత మాట్లాడుతూ.. వాసవి కన్యకాపరమేశ్వరి జయంతి అధికారకంగా ప్రకటించడం హర్షనీయమని చెప్పారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాసవి మహా సంస్థాన్ చైర్మన్ తోపాజి అనంత కిషన్ మాట్లాడుతూ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతిని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడానికి స్వాగతిస్తున్నట్లు చెప్పారు. 26వ తేదీన ఉదయం 10 గంటలకు ప్రభుత్వ అత్యధిక నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ జరుగుతుందని పేర్కొన్నారు. కలెక్టర్ కార్యాలయంలో సభ జరుగుతుందని చెప్పారు. వాసవి జయంతిని అధికారికంగా ప్రకటించేందుకు కృషిచేసిన ఆర్యవైశ్య కార్పొరేషన్ కాల్వ సుజాతకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బెజగం శ్రీనివాస్, కౌన్సిలర్ తోపాజి వీణ, టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి, కిరాణ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు మిర్యాల పాండురంగం, ప్రధాన కార్యదర్శి అక్షంతల మదన్మోహన్, మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనుముల సంతోష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మ్యాదం రాధా కిషన్, జూలకంటి



బుచ్చిలింగం, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ పుల్లూరి ప్రకాష్, వాసవి మహాసంస్థాన్ ప్రధాన కార్యదర్శి ఇల్లింతల రాజు, కోశాధికారి జూలకంటి మల్లేశం, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు కొంపల్లి విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి నామ భాస్కర్, యువజన విభాగం అధ్యక్షుడు తోపాజి హరీష్, మహిళా విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు తోపాజీ తేజవతి, పట్టణ అధ్యక్షురాలు అక్షంతల కృష్ణవేణి పాల్గొన్నారు.

# మైలర్‌దేవ్‌పల్లి ప్రాంతంలో రూ.1.84 కోట్లతో మంచినీటి పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన



- ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా ప్రారంభం
- వేగంగా, నాణ్యతతో పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం

**మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 24 ( వార్త వేదిక సూర్య ) :**

మైలర్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో ప్రజలకు తాగునీటి సౌకర్యాన్ని మెరుగుపరచేందుకు మరో కీలక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. శుక్రవారం అత్తాపూర్ సర్కిల్ కాటేదాన్ సెక్షన్ (వార్డ్-117)లోని దుర్గా వెంచర్ ప్రాంతంలో రూ.1.84 కోట్ల వ్యయంతో చేపట్టనున్న కొత్త మంచినీటి పైప్‌లైన్ పనులకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే శ్రీ టి. ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ ఆధ్వర్యంలో అమలు కానున్న ఈ ప్రాజెక్టులో 200 ఎంఎం, 150 ఎంఎం, 100 ఎంఎం వ్యాసం గల పైప్‌లైన్లను ఏర్పాటు చేయనున్నారు. అయ్యప్ప టెంపుల్ సమీపంలోని గృహ సముదా యాలకు ఈ పనుల ద్వారా మెరుగైన నీటి సరఫరా అందనుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ మాట్లా డుతూ, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి శుద్ధి చేసిన తాగునీటిని అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ పైప్‌లైన్ పనులు పూర్తయ్యాక కాటేదాన్ మరియు మైలర్‌దేవ్‌పల్లి పరిసర ప్రాంతాల్లో నీటి కొరత సమస్య శాశ్వతంగా తొలగిపోతుందని పేర్కొన్నారు. పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, జలమండలి అధికారులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ ఎస్సీ & ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా ' ఆడెపు శ్రీకాంత్' ఎన్నిక

**మోటకొండూరు,ఎప్రిల్ 24(వార్త వేధిక సూర్య):-**

యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ అండ్ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (రిజిస్ట్రేషన్ నెం. 202/2010) నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భువనగిరి ఎల్లమ్మ టెంపుల్ సమీపంలోని అచ్యుత్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన జిల్లా సర్వసభ్య సమావేశంలో మోటకొండూరు మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన అడెపు శ్రీకాంత్ జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అసోసియేషన్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ మాతంగి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో జిల్లా మరియు భువనగిరి డివిజన్ కమిటీలను ప్రకటించారు. జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన అడెపు శ్రీకాంత్‌ను రాష్ట్ర నాయకులు మరియు తోటి ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన అడెపు శ్రీకాంత్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యుత్ రంగంలోని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల హక్కుల కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు

# అధికారుల నిర్లక్ష్యం

- పాలకుల వైఫల్యం: మైలార్దేవపల్లిలో మురుగు నీటిలోనే ప్రజల జీవనం!
- భాజపా మైలర్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు సురెడ్డి వినయ్ రెడ్డి

**మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 24 ( వార్త వేదిక సూర్య ) :**



మైలార్దేవపల్లి డివిజన్‌లో కొనసాగు తున్న డ్రైనేజ్ సమస్యలపై బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ డివిజన్ అధ్యక్షుడు సూరెడ్డి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు. డివిజన్‌లోని దుర్గా నగర్ ప్రాంతంలో గత మూడు నెలలుగా డ్రైనేజ్ నీరు నిల్వ ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. ముఖ్యంగా దుర్గా కిడ్స్ స్కూల్ వెనుక భాగంలో నిల్వ నీరు ఉండటం వల్ల చిన్నపిల్లలు, స్థానికులకు ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని తెలిపారు. పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ హెచ్ఎమ్ డబ్ల్యూ ఎస్ఎస్‌బీ అధికారులు స్పందించక పోవడం వారి నిర్లక్ష్యాన్ని సూచిస్తోందని విమర్శించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి. ప్రకాశ్ గౌడ్ కూడా ఈ సమస్యల పరిష్కారంలో విఫలమయ్యారని ఆరోపించారు. డ్రైనేజ్ నీరు నిల్వ సమస్యను శాశ్వతంగా పరిష్కరిం చాలని, పైప్‌లైన్ నిర్వహణను మెరుగుపరచాలని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. సమస్యను నిర్లక్ష్యం చేస్తే తీవ్రమైన పరిణామాలు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ నాయకులు వెంకటరమణ గుప్తా, బొమ్మ రాజు నర్సింహా, వై నర్సు రెడ్డి, గూడూరి అంజి, కొండాల్, జే ప్రేమ్ గణేష్, వేణు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# కిస్మత్ పూర్‌లో హిందూ సమ్మేళనం ఏర్పాట్లు వేగం

### -2.11 లక్షల విరాళం అందజేసిన నీరుడు శేఖర్ ముదిరాజ్
### - 26న హిందూ సమ్మేళనం కార్యక్రమానికి ఆహ్వానం



**మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 24 ( వార్త వేదిక సూర్య ) :**
బండ్లగూడ జాగీర్‌లో ఈ నెల 26వ తేదీన సాయంత్రం నిర్వహించనున్న హిందూ సమ్మేళనం కార్యక్రమానికి నిర్వాహకులు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నారు. హిందూ సమాజ ఐక్యతను బలోపేతం చేయడం, సంప్రదాయాలు మరియు సంస్కృతిని పరిరక్షించడం ప్రధాన లక్ష్యంగా ఈ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఇప్పటికే మున్సిపాలిటీలోని పలు కాలనీల్లో ప్రచార కార్యక్ర మాలు చేపట్టి, ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిస్తున్నారు. ఈ నేపథ్యంలో హిందూ సమ్మేళనం కమిటీ సభ్యులు కిస్మత్ పూర్ మాజీ ఉపసర్పంచ్ నీరుడు శేఖర్ ముదిరాజ్‌ను ఆహ్వానించారు. కమిటీ పిలుపునకు స్పందించిన ఆయన సమాజ సేవా దృక్పథంతో ముందుకు వచ్చి కార్యక్రమ నిర్వహణకు □2,11,000 విరాళంగా అందజేశారు. ఈ విరాళం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడంలో కీలకంగా ఉపయోగ పడనుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు శేఖర్ ముదిరాజ్ సేవా భావాన్ని అభినందిస్తూ, సమాజంపై ఆయనకున్న నిబద్ధత ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఆయన అందించిన సహకారం ఇతరులకు కూడా ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు. అలాగే మాట్లాడిన నీరుడు శేఖర్ ముదిరాజ్, హిందూ సమాజ ఐక్యత కోసం ఇలాంటి సమ్మేళనాలు అవసరమని అన్నారు.

మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. బండ్లగూడ జాగీర్ మరియు పరిసర ప్రాంతాల ప్రజలు కుటుంబ సమేతంగా పెద్ద ఎత్తున పాల్గొని ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.



# బ్రాహ్మణబస్తిలో పర్యటించిన మాజీ కార్పొరేటర్ డా.హేమ సామల

**సికింద్రాబాద్, ఎప్రిల్ 24(వార్త వేదిక సూర్య)**
మాజీ కార్పొరేటర్ డా. హేమ సామల బ్రాహ్మణబస్తి ప్రాంతంలో స్థానిక అధికారులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. బస్తీలో ఉన్న ప్రస్తుత సమస్యలను పరిశీలిస్తూ, స్థానిక ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బ్రాహ్మణబస్తిలో నూతన సీసీ రోడ్డు మరియు సివరేజీ లైన్ నిర్మాణ పనులను త్వరలో ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ గారి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. సీసీ రోడ్ పనులకు 23 లక్షలు, సివరేజీ లైన్ పనులకు 11లక్షలు నిధులు విడుదల అయినట్లు ఆమె తెలిపారు. దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న ఈ పనులు ప్రారంభమైతే రహదారి సమస్యలు పూర్తిగా పరిష్కారం అవుతాయని ఆమె తెలిపారు. అలాగే, రోడ్డు పనులు ప్రారంభానికి ముందుగా బస్తీ వాసులు తమ ఇళ్లకు అవసరమైన త్రాగునీటి పైపులైన్లు మరియు డ్రైనేజీ లైన్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఒకసారి సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయిన తర్వాత మళ్లీ తవ్వకాలు చేయడం కష్టమవుతుందని, అందువల్ల ముందస్తుగా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవడం ఎంతో ఉపయోగకరమని ఆమె తెలిపారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనులు నిర్వహించేందుకు అధికారులు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నారని ఆమె పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా, వేగంగా పూర్తి కావాలంటే ప్రజల సహకారం అత్యంత ముఖ్యమని, అందరూ కలిసి పనిచేస్తే బ్రాహ్మణబస్తి అభివృద్ధిలో ఆదర్శంగా నిలుస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జి హెచ్ ఎం సి,డి.ఈ, మాధవి, ఏ ఈ వేణు, జలమండలి మేనేజర్ కుషాల్, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# రాజేంద్రనగర్ సర్కిల్లో బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సర్వసభ్య సమావేశం



### - కేసీఆర్ పాలనలో తెలంగాణ అభివృద్ధి దేశానికి ఆదర్శం
### - ఏప్రిల్ 27న ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవాలు



**మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 24 ( వార్త వేదిక సూర్య ) :**
రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హైదర్ షాకోట్, బండ్లగూడ జాగిర్, కిస్మత్పూర్ డివిజన్లకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్న విస్తృత స్థాయి సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గత పది సంవత్సరాలలో రాష్ట్రం అన్ని రంగాల్లో అద్భుతమైన అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు. వ్యవసాయం, సాగునీరు, మౌలిక వసతులు, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని, ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకంగా మారిందని తెలి పారు. అయితే, మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పాలనలో రాష్ట్ర పరిస్థితి దెబ్బతిన్నదని విమర్శించారు. ప్రభుత్వం సక్రమంగా పనిచేయడంలో విఫలమైందని, అన్ని రంగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ అధ్యక్షుడు రావులకోళ్ల నాగరాజు మాట్లాడుతూ, రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలతో పాటు చెరువుల పునరుద్ధరణ, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి తాగునీరు అందించడం వంటి కార్యక్రమాలు ప్రజల జీవన ప్రమాణాలను గణనీయంగా మెరుగుప రచాయని తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. సర్కిల్ ప్రధాన కార్యదర్శి రాముడు యాదవ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆశలను నెరవేర్చలేకపోయిందని, నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలు అమలు కాలేదని, సంక్షేమ పథకాల అమలులో గందరగోళం నెలకొందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా మారిందని, ప్రజల్లో అసంతృప్తి స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు.

ఏప్రిల్ 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవాలను భారీ స్థాయిలో నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ప్రతి డివిజన్‌లో పార్టీ జెండాలు ఎగురవేసి, ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను వెలుగులోకి తీసుకువస్తామని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గంలో పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపిస్తామని, మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటే లక్ష్యంగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు వెంకటేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గంగాని రవికుమార్, కోశాధికారి శాంతి కుమార్, బీసీ సెల్ అధ్యక్షుడు పెంటయ్య యాదవ్, మైనార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇస్మాయిల్, బండ్లగూడ అధ్యక్షుడు సుధాకర్ గౌడ్, యువజన విభాగం అధ్యక్షుడు ఉదయ్ గౌడ్ తదితరులు, అలాగే పలువురు నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# రేవంత్ సర్కార్‌కు హైకోర్టు తీర్పు కోలుకోలేని దెబ్బ

### నార్సింగ్ మున్సిపల్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి
### అది పీసీ ఘోష్ కమిషన్ కాదు.. గాంధీ భవన్ రాసిన 'పీసీసీ' స్క్రిప్ట్!
### రాజకీయ కక్షసాధింపులు నేటితో బట్టబయలయ్యాయి.
### రైతులపై కక్ష వీడి మేడిగడ్డ మరమ్మతులు తక్షణమే చేపట్టాలి.

**మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 24 ( వార్త వేదిక సూర్య ) :**
కాళేశ్వరం ప్రాజెక్టు విచారణ కోసం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి గట్టి 'చెంపపెట్టు' అని నార్సింగ్ మున్సిపల్ అధ్యక్షుడు కే. విష్ణువర్ధన్ రెడ్డి అభివర్ణించారు. విచారణ పేరుతో గత కొంతకాలంగా కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్న రాజకీయ వేధింపులు న్యాయస్థానం తీర్పుతో అట్టర్ ఫ్లాప్ అయ్యాయని ఆయన ఒక ప్రకటనలో విమర్శించారు. సహజ న్యాయ సూత్రాలు, ప్రాథమిక హక్కులు మరియు ఎంక్వయిరీ యాక్ట్-1952 నిబంధనలను రేవంత్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని విష్ణువర్ధన్ రెడ్డి ధ్వజమెత్తారు. సెక్షన్ 8బి ప్రకారం ఎవరి ప్రతిష్టకైనా భంగం కలిగే అవకాశం ఉంటే, వారికి ముందే నోటీసు ఇచ్చి వివరణ కోరాలి. కానీ కేసీఆర్, హరీష్ రావు మరియు అధికారుల వివరణ తీసుకోకుండానే వారిపై ప్రతికూల వ్యాఖ్యలు చేయడం చట్టవిరుద్ధమని కోర్టు తేల్చిచెప్పింది. ఇది ప్రభుత్వ అహంకారానికి నిదర్శనం, అని ఆయన మండిపడ్డారు. ఇది స్వతంత్ర కమిషన్ ఇచ్చిన నివేదిక కాదు, గాంధీ భవన్ నుంచి కాంగ్రెస్ పార్టీ రాసిచ్చిన పీసీసీ స్క్రిప్ట్ అని బీఆర్ఎస్ మొదటి నుంచి చెబుతోందని, నేడు అదే నిజమని తేలిందని విష్ణువర్ధన్ రెడ్డి ఎద్దేవా చేశారు. పిటిషనర్లకు నష్టం కలిగించేలా ఉన్న కమిషన్ లోని అంశాలన్నీ చట్టపరంగా 'ఇన్-ఆపరేటివ్' అని కోర్టు ప్రకటించడం ద్వారా ఆ నివేదికకు విలువే లేదని స్పష్టమైం దన్నారు. కేసీఆర్ ప్రతిష్టను మసక బార్చాలని చేసిన కుట్రలు బెడిసి కొట్టాయని, నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దని కోర్టు స్టే ఇవ్వడం కాంగ్రెస్ అబద్దాల ప్రచారానికి పరాకాష్ట అని ఆయన అన్నారు. రెండు పిల్లర్లకు మరమ్మతులు చేస్తే సరిపోయే కాళేశ్వరం ప్రాజెక్టును రాజకీయ ప్రతీకారంతో మూలపడేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రైతాంగాన్ని నిలువునా ముంచుతూ, గోదావరి జలాలను పక్క రాష్ట్రానికి దోచిపెట్టే కుతంత్రం రేవంత్ రెడ్డిది అని ఆరోపించారు. న్యాయస్థానం కేసీఆర్ వాదనతో ఏకీభవించడం ద్వారా, ఇది కేవలం రాజకీయ వేధింపుల కోసం జరిగిన ప్రయత్నమే తప్ప వాస్తవాలను వెలికితీసే ప్రయత్నం కాదని విష్ణువర్ధన్ రెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# నల్లగొండ లో గొడుగుల పంపిణీ

**నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 24 (వార్తా వేదిక సూర్య )**






భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి 15 వ వర్ధంతి ఆరాధన దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం శ్రీ సత్యసాయి సేవా సమితి, నల్లగొండ వారి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. రోజు రోజుకు పెరుగుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకొని, ఉదయం నల్లగొండ పట్టణములో వీటి కాలనీ, బస్టాండ్ భాస్కర్ టాకీస్ ప్రాంతాల్లో రోడ్డు ప్రక్కన ఉన్న చెప్పులు కుట్టుకునే పేద వారికి ఎండ నుండి కాపాడుకోవడానికి పెద్ద గొడుగులు పంచడం జరిగింది. అదేవిధంగా మిర్యాలగూడ బైపాస్ రోడ్డు వద్ద గల లెప్రసి కాలనీలో 100 మందికి మహా నారాయణ సేవ అన్నదానం నిర్వహించడం జరిగింది. సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్ రోడ్డు వద్ద నిర్వహిస్తున్న చలివేంద్రము లో శుక్రవారం మంచి నీటితో పాటు మజ్జిగ కూడా పంపిణీ చేయడము జరిగింది. ఈ సేవా కార్యక్రమాలలో సమితి కన్వీనర్ విశ్వేశ్వర్, స్త్రీ మరియు పురుషుల సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించడం శుభపరిణామం: ఆర్యవైశ్య సంఘం

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం
### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కుల పెద్దలు



**మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 24 ( వార్త వేదిక సూర్య ) :**
శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఆర్యవైశ్య సంఘం సభ్యులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూ శుక్రవారం కాటేదాన్ మరియు శివరాంపల్లి ప్రాంతాలలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం చైర్మన్ సోమ శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం చేశారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను ఆర్యవైశ్య కుల పెద్దలు, యువకులు మర్యాదపూర్వకంగా కలుసుకొని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు ధనంజయ్ పాల్గొని మాట్లాడుతూ.. ఆర్యవైశ్యుల చిరకాల వాంఛను గౌరవించి, అమ్మవారి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించిన ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంబరాలలో ఆర్యవైశ్య సంఘం పెద్దలు రంగా ప్రభాకర్ గుప్తా, అర్థం లక్ష్మయ్య గుప్తా, వి. సురేష్ గుప్తా, అర్థం శ్రీనివాసులు గుప్తా, సరాబు అనంతం గుప్తా, సిరంగి బుచ్చయ్య గుప్తా, భద్రయ్య గుప్తా, గుడిపల్లి శేఖర్ గుప్తా, కొండా కృష్ణయ్య గుప్తా, సోమ అశోక్ గుప్తా, పూరి శ్రీనివాస్ గుప్తా, పి. శేఖర్ గుప్తా, ఓరగంటి మల్లేష్ గుప్తా, వై. విజయకుమార్ గుప్తా, కే. పుల్లయ్య గుప్తా, సంపత్ గుప్తా, సోమ సందీప్ గుప్తా, వి. సత్యనారాయణ గుప్తా, వై. బాలరాజ్ గుప్తా మరియు అధిక సంఖ్యలో ఆర్యవైశ్య యువకులు, పాల్గొన్నారు.

సంచిక: 329 వార్త వేదిక సూర్య హైదరాబాద్ శనివారం, ఏప్రిల్ 25, 2026

# ఆత్మహత్యల వలన కుటుంబాలు నష్టపోతాయి

## కేవలం చర్చల ద్వారా మాత్రమే సమస్యలు పరిష్కారం అవుతాయి

## ఆర్ .టి. సి. కార్మికులు, ప్రభుత్వం పట్టుదలతో వెళ్లకుండా ప్రజల పక్షాన ఆలోచన చేసి, సమ్మెను విరమించే దిశ గా ఆలోచన చేయాలి

## తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 24 (వార్తా వేదిక సూర్య )

నల్గొండలోని క్యాంపు కార్యాలయంలో తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ..ఆర్ .టి. సి. కార్మికులు , ప్రభుత్వం పట్టుదలతో వెళ్లకుండా ప్రజల పక్షాన ఆలోచన చేసి , సమ్మెను విరమించే దిశగా ఆలోచన చేయండి. ఆర్టీసీ కార్మికుడు శంకరయ్య గౌడ్ ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరం. వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేస్తున్నాను. కేవలం చర్చల ద్వారా మాత్రమే సమస్యలకు పరిష్కారం అవుతాయి. ఆత్మహత్యల వలన కుటుంబాలు నష్టపోతాయి. యసంగి కొనుగోళ్ల విషయంలో కొనుగోళ్లు వేగంగా సాగుతున్నాయి. ఈ సారి తాలు సమస్య ప్రధానంగా ఇబ్బంది ఉంది. సీడ్స్ ద్వారానే తాలు సమస్య వస్తుందని అధికారులు తెలిపారు. ధాన్యాన్ని మిల్లులు తరలించే కార్యక్రమాన్ని వేగంగా చేయాలని కోరుతున్నాం , అకాల వర్షాలతో రైతులు నష్టపోయే అవకాశం ఉంది. ప్రభుత్వానికి విజ్ఞప్తి , సంపూర్ణంగా రైతు బంధు రాలేదు అనే అసంతృప్తి రైతుల్లో ఉంది. రైతు బోనస్ , రైతు బంధు ద్వారా ప్రభుత్వానికి ఆర్థిక భారం ఉన్న విషయం వాస్తవం .

రైతు బంధు , సన్నలకు బోనస్ , ఈ రెండు పథకాల విషయంలో ప్రభుత్వం ఆలోచన చేసి ఏదో ఒక పథకాన్ని సంపూర్ణంగా అమలు చేస్తే బాగుంటుంది. రైతు బంధు లేదా రైతు బోనస్ లలో ఏ పథకం రైతులకు మేలు అవుతుందో ఆలోచన చేయాలి. మిగతా రాష్ట్రాల్లో పండిన ధాన్యాన్ని ప్రభుత్వాలు కొనడం లేదు. అందువల్ల మిగిలిన రాష్ట్రాల రైతులు తెలంగాణ రాష్ట్రానికి వచ్చి అక్కడి కన్నా ఎక్కువ రేట్ కి తెలంగాణ లో అమ్ముకొని వెళుతున్నారు. ఇది తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి నష్టం చేసేలా ఉంది.

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లు కేంద్ర ప్రభుత్వాన్ని ధాన్యం కొనుగోలు విషయం లో సాయం చేయాలని కోరారు. అయిన కేంద్ర ప్రభుత్వం ఎలాంటి సహాయం చేయడం లేదు. వాస్తవాలను పక్కన పెట్టి ప్రతిపక్షాలు రాజకీయం చేయడం తప్పు. ప్రజలను రెచ్చగొట్టి ప్రయోజనం పొందాలి అని చూడవద్దు.

కాళేశ్వరం ఇస్యులో పిసి ఘోష్ కమిషన్ విషయం లో ఎవరికి హై కోర్ట్ క్లిన్ చిట్ ఇవ్వలేదు. సెక్షన్ 8 ప్రకారం నోటీసులు ఇవ్వలేదు కాబట్టి హరీష్ రావు , కేసీఆర్ పై ఎలాంటి చర్యలకు ఉపక్రమించవద్దు అని హై కోర్ట్ తెలిపింది.

యువత రాజకీయాల్లోకి రావాలి , వారికి అవకాశాలు రావాలి అనే నేను కోరుకుంటున్నాను. నేను పోటీ చేసే విషయం అప్పటి రాజకీయ పరిస్థితులు బట్టి నిర్ణయం తీసుకుంటాం అని ఆయన స్పష్టం చేశారు.



# ప్రతిభ పరీక్ష లో విద్యార్థులు విజయాలు సాధించాలి దృఢ సంకల్పంతో ముందుకు సాగాలి

## నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 24 (వార్తా వేదిక సూర్య )

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్.ఆర్ కళాశాలలో జరుగుతున్న మోడల్ ఈ.ఏ.పి సెట్ పరీక్షా ప్రశ్నాపత్రాలను నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైన విడుదల చేయడం జరిగింది. అనంతరం డిఎస్పీ శివరాం రెడ్డి మాట్లాడుతూ.. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జరుగుతున్న మోడల్ ఎంసెట్ పరీక్షలు ఐ.ఐ.టి ఫౌండేషన్ మాజీ ఎమ్మెల్సీ చుక్క రామయ్య కన్వీనర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్ . ఎఫ్.ఐ విద్యార్థి సంఘాన్ని అభినందించారు. విద్యార్థులు పరీక్షలు ఏదైనా విజయాలు సాధించాలని దృఢ సంకల్పంతో ముందుకు సాగాలని వారు కోరారు. విద్యార్థులు ముఖ్యంగా అన్ని రంగాల్లో స్థిరపడాలంటే ప్రతి విద్యార్థికి కంప్యూటర్ పరిజ్ఞానం కచ్చితంగా అవసరం. ప్రస్తుతం ఉన్న జనరేషన్లో టెక్నాలజీ తో విద్యార్థులు పోటీ పడాలని వారు సూచించారు. అదేవిధంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పరీక్షలు విద్యార్థులు సద్వినియోగపరుచుకోవాలని ఆశిస్తున్నాం. రాబోయే రోజుల్లో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు అన్నారు. మెయిన్ పరీక్ష రాసే సమయాలలో విద్యార్థులు భయాందోళనలకు గురికాకుండా ఏకాగ్రతతో శ్రద్ధతో పరీక్షలను ఎదుర్కొని విజయాలు సాధించాలని విద్యార్థిని విద్యార్థులు వారు అనుకున్న లక్ష్యాలను ఛేదించి ముందు అడుగు వేయాలని వారు కోరారు. ఈ పరీక్షకు విద్యార్థుల నుండి తల్లిదండ్రుల నుండి విశేష స్పందన లభిస్తుంది .ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఇలాంటి పరీక్షలు నిర్వహించడం గర్వకారణమని తల్లిదండ్రులు ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం చేస్తున్న కృషిని అభినందిస్తున్నానని వారు అన్నారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం చదువుతూ పోరాడు చదువుకై పోరాడు అనే నినాదంతో ముందుకు సాగుతూ విద్యార్థుల శ్రేయస్సు కొరకు అనునిత్యం విద్యార్థుల పక్షాన నిలుస్తూ పనిచేస్తుందని వారు తెలియజేశారు. ఈ పరీక్షకు విజయవంతం కోసం పనిచేసిన కళాశాలల సిబ్బందికి మరియు యజమాన్యాలకు ఎస్.ఎఫ్.ఐ నల్లగొండ జిల్లా కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ రాబోయే రోజుల్లో మరిన్ని మంచి కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి . వై. ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, ఎస్.ఎఫ్.ఐ ×జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మం పాటి శంకర్, కిరణ్, ఆదిల్, ఎస్ . ఆర్ విద్యాసంస్థల జోనల్ ఇన్చార్జి దోనాల శ్రీనివాస్ రెడ్డి,కళాశాల ప్రిన్సిపల్ లెక్కలమనోజ్ రెడ్డి, అసిస్టెంట్ జోనల్ సతీష్ రెడ్డి ,రమ్య,లాస్య,రేవతి తదితరులు పాల్గొన్నారు.

# డయాబెటిస్ రోగుల్లో కాళ్లకు రక్తప్రసరణ తగ్గడం (పి.ఏ.డి) పై అవగాహన అత్యవసరం




## సీనియర్ కన్సల్టెంట్ వాస్క్యులర్ సర్జన్ యశోద హాస్పిటల్స్ సికింద్రాబాద్ యూనిట్ డా.వినయ్ కుమార్

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 24 (వార్తా వేదిక సూర్య )

శుక్రవారం నల్లగొండ లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో యశోద హాస్పిటల్స్ సికింద్రాబాద్ యూనిట్ ప్రముఖ వైద్యులు డా.వినయ్ కుమార్ మాట్లాడుతూ, డయాబెటిస్ ఉన్నవారి లో పిరిఫెరల్ ఆర్టీరియల్ డిసీజ్ (పి.ఏ.డి) సమస్య వేగంగా పెరుగుతోందని ఆయన వివరించారు. పి.ఏ.డి అనేది కాళ్లకు, పాదాలకు వెళ్లే రక్తనాళాలు ఇరుకుగా లేదా మూసుకుపోవడం వల్ల రక్తప్రసరణ తగ్గిపోవడం అని తెలిపారు. డయాబెటిస్ రోగుల్లో ఈ సమస్య తీవ్రంగా ఉండి, చిన్న గాయాలు కూడా మానకుండా పుండ్లుగా మారే ప్రమాదం ఉందన్నారు. నరాల సమస్య కారణంగా కొందరిలో నొప్పి కూడా తెలియకపోవచ్చని హెచ్చరించారు. నడిచేటప్పుడు కాళ్లలో నొప్పి, కాళ్లు త్వరగా అలసిపోవడం, పాదాలు చల్లగా ఉండటం, మానని గాయాలు, వేళ్లు నల్లబడటం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. సకాలంలో కాళ్ల రక్తపోటు పరీక్ష, డాప్లర్ స్కాన్ వంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా సమస్యను ముందే గుర్తించి చికిత్స చేయవచ్చన్నారు. డయాబెటిస్ రోగులు రక్త చక్కెర ను కట్టుదిట్టంగా నియంత్రించుకోవాలని, పొగతాగడం పూర్తిగా మానాలని, అవసరమైతే మందులు లేదా యాంజియోప్లాస్టీ వంటి చికిత్సలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రతి రోజు పాదాలను పరిశీలించడం, గాయాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్య సలహా తీసుకోవడం చాలా ముఖ్యమని చెప్పారు. ముందస్తు అవగాహన, సకాలంలో చికిత్సతో కాలు కోల్పోయే ప్రమాదాన్ని పూర్తిగా నివారించవచ్చని డా.వినయ్ కుమార్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా వాసులకు ప్రతి నేల మూడోవ బుధవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఐకాన్ హాస్పిటల్ నల్లగొండ లో ఓపిడీలు నిర్వహించబడుతున్నాయని నల్లగొండ ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.వినయ్ కుమార్ తో పాటు యశోద హాస్పిటల్స్ నల్లగొండ మార్కెటింగ్ మేనేజర్ కోక ప్రవీణ్ కుమార్, నల్లగొండ మార్కెటింగ్ సహాయక మేనేజర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆమ్ఆద్మీ పార్టీకి భారీ షాక్..

## బీజేపీలో చేరనున్న రాఘవ్ చద్దా.. ఆప్ రాజ్యసభ డిప్యూటీ లీడర్ కూడా

ఆమ్ఆద్మీ పార్టీకి భారీ షాక్ తగిలింది. ఆ పార్టీ రాజ్యసభ సభ్యుల్లో ముగ్గురు పార్టీకి గుడ్‌బై చెప్పబోతున్నారు. అంతేకాదు.. బీజేపీలో చేరబోతున్నారు. వీరిలో ప్రస్తుతం రాజ్యసభ ఆప్ డిప్యూటీ లీడర్ అశోక్ కుమార్ మిట్టల్ కూడా ఉన్నారు. ఇటీవలే రాఘవ్ చద్దాను రాజ్యసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పదవి నుంచి తొలగించిన ఆప్.. ఆయన స్థానంలో అశోక్ మిట్టల్‌ను నియమించింది. కానీ, ఇప్పుడు ఆయన కూడా పార్టీని వీడి బీజేపీలో చేరబోతున్నారు. ఈ విషయాన్ని ఆప్ రాజ్యసభ సభ్యుడు, ఆ పార్టీ బహిష్కృత నేత రాఘవ్ చద్దా వెల్లడించారు.

శుక్రవారం రాఘవ్ చద్దా, అశోక్ కుమార్ మిట్టల్, సందీప్ పాఠక్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా తాము ఆమ్ ఆద్మీ పార్టీకి రాజీనామా చేసి, బీజేపీలో చేరబోతున్నట్లు వెల్లడించారు. రాజ్యసభలో మూడింట రెండొంతుల ఆప్ సభ్యులు కలిసి బీజేపీలో చేరబోతున్నట్లు ప్రకటించారు. అంటే రాజ్యాంగం ప్రకారం ఈ ముగ్గురూ కలిసి ఆమ్ ఆద్మీ పార్టీని బీజేపీలో విలీనం చేస్తారు. ఇలా ఒక సభలో ఒక పార్టీకి చెందిన మూడింట రెండు వంతుల మంది సభ్యులు.. అధికార లేదా వేరే ఏ పార్టీలోనైనా చేరవచ్చు. ఇలా చేరితే, పార్టీ ఫిరాయింపుల చట్టం వర్తించదు. దీంతో ఈ ముగ్గురి రాజ్యసభ సభ్యత్వానికి ధోకా లేకపోవచ్చు. ఇక, రాఘవ్ చద్దా, అశోక్, సందీప్.. ముగ్గురూ 2022 నుంచి ఆప్ తరఫున రాజ్యసభలో సభ్యులుగా కొనసాగుతున్నారు. తాజా మీడియా సమావేశంలో రాఘవ్ చద్దా మాట్లాడుతూ "ఆమ్ ఆద్మీ పార్టీ కోసం 15 ఏళ్లపాటు చెమట, రక్తం చిందించాను. ఇప్పుడు ఆ పార్టీ తన సిద్ధాంతాలు, విలువలు, నైతిక అంశాల నుంచి పూర్తిగా పక్కకు తప్పుకొంది.

ఆమ్ ఆద్మీ పార్టీ తన స్వార్థ ప్రయోజనాల కోసం తప్ప దేశం కోసం, జాతి ప్రయోజనాల కోసం పని చేయడం లేదు. ఇది చాలా మంది ఎప్పటినుంచో చెబుతున్నారు. ఇప్పుడు నేను కూడా అదే అనుకుంటున్నా. నేను సరైన పార్టీలో లేనని భావిస్తున్నా. సరైన వ్యక్తిని.. తప్పుడు పార్టీలో ఉన్నా. అందుకే ఈ రోజే ఆమ్ ఆద్మీ పార్టీకి దూరంగా ఉంటున్నా. ప్రజల కోసం వెళ్తున్నా" అంటూ ప్రకటించారు. తమతోపాటు స్వాతి మాలివాల్, హర్భజన్ సింగ్, రాజిందర్ గుప్తా, విక్రమ్‌జిత్ సింగ్ సహ్నే కూడా త్వరలో ఆప్‌ను వీడి బీజేపీలో చేరుతారు అంటూ రాఘవ్ వెల్లడించారు. అలాగే, తాను మోదీ, అమిత్ షా నాయకత్వంలో పని చేయబోతున్నట్లు వెల్లడించారు. తాజా సమాచారం ప్రకారం.. రాఘవ్ చద్దాకు కేంద్ర కేబినెట్‌లో మంత్రిగా చోటు దక్కే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

# వేసవి కాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం

## మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బచ్చలకూరి శరత్‌చంద్ర

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 24 (వార్తా వేదిక సూర్య )



నల్గొండ నగరంలో రోజురోజుకూ పెరుగుతున్న వేసవి ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని, ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రధాన రహదారులు, ప్రజలు ఎక్కువగా రాకపోకలు సాగించే ప్రదేశాలలో తాత్కాలిక వేసవి షెడ్లు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాన్ని మంత్రి కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశాల మేరకు, నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మార్గదర్శకత్వంలో చేపట్టారు. ప్రజలు ఈ సదుపాయాలను విస్తృతంగా వినియోగించుకుంటూ, మున్సిపల్ కార్పొరేషన్ చర్యలను అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బచ్చలకూరి శరత్‌చంద్ర మాట్లాడుతూ, వేసవి కాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వేసవి కాలంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కువగా నీరు తాగుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, అలాగే మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# చిత్తలూరు గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలి

## ఆరోగ్య ఉపకేంద్రం ఎదుట సీపీఐ (ఎం-ఎల్)న్యూడెమోక్రసీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిరసన



నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 24 (వార్తా వేదిక సూర్య )

శాలి గౌరారం మండలం చిత్తలూరు గ్రామం లో 16 లక్షల అంచనా వ్యయంతో 2024 లో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని నేటికీ ప్రారంభించకుండా అధికారులు, ప్రజా ప్రతినిధులు నిరుపయోగంగా వదిలేసి నిర్లక్ష్యం చేయడాన్ని నిరసిస్తూ, వెంటనే ఉప కేంద్రాన్ని ప్రారంభించి ఉపయోగంలోకి తీసుకువచ్చి ప్రజలకు వైద్య సేవలు అందించాలని సీపీఐ (యం-యల్)న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ఆరోగ్య ఉపకేంద్రం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ డివిజన్ నాయకులు నాయకులు సిలువేరు జానయ్య మాట్లాడుతూ.. చిత్తలూరు గ్రామంలో లక్షల రూపాయలు వెచ్చించి ఆరోగ్య ఉప కేంద్రాన్ని నిరుపయోగంగా వదిలివేయడం వైద్యాధికారుల, ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యానికి నిలువుటద్దమని విమర్శించారు . గ్రామంలో మూడు వేలకు పైగా జనాభా నివసిస్తున్నారని, ఆరోగ్య ఉప కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకురావడం వలన చిత్తలూరు గ్రామ ప్రజలతో పాటు చుట్టూ ఉన్న గ్రామాల ప్రజలకు కూడా ప్రాథమిక వైద్య సదుపాయాలు అందుతాయని అన్నారు. వైద్యం వ్యాపారంగా మారి ఖరీదైన ఈ రోజుల్లో నిరుపేదలు అనారోగ్యానికి గురైతే చిన్న చిన్నా రోగాలకు కూడా ప్రైవేట్ హాస్పిటల్స్ రకరకాల టెస్టుల, మందుల పేరుతో నిలువుదోపిడి చేస్తున్నాయని అన్నారు. నిరుపేదలఅందరికి వైద్య సదుపాయాలు అందుబాటులో తీసుకురావాల్సిన అవసరం ప్రభుత్వం పై ఉన్నదని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే , అధికారులు స్పందించి ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించాలని, డాక్టర్స్, నర్సులను నియమించి 24 గంటలు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. అన్ని రకాల టెస్టులు, మందులతో పాటు కుక్క, పాము కాటు లాంటి విష పూరిత నియంత్రణ మందులు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. వెంటనే ఉప కేంద్రాన్ని ప్రారంభించక పోతే డి.యం.ఎచ్.వో కార్యాలయం ఎదుట నిరసన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ గ్రామ నాయకులు బోడ శంబయ్య, తుడి శ్రీశైలం, తీగల ఉప్పలయ్య, గిరగాని వెంకన్న, వెలిశాల శివయ్య, మొత్కూరి నర్సమ్మ, పున్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



గట్టుప్పల.ఏప్రిల్24.వార్త వేదిక సూర్య:

గట్టుప్పల్ మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి చెక్కులను తహశీల్దార్ రాములు స్థానిక సర్పంచ్ లు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సర్పంచ్ నామని జగన్నాథం,సర్పంచ్ బిమనపల్లి రామయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచుకట్ల సంపత్, ఉప సర్పంచ్ కమ్మం లక్ష్మయ్య,వార్డు సభ్యులు పెదగని నరేందర్, మొద్దు గణేష్,పున్న శివ ,చెరుపెల్లి సత్యనారాయణ, చెరుపల్లి ఆంజనేయులు, నామని బుచ్చయ్య, జాజుల యాదయ్య , చేనగొని యాదయ్య,తదితరులు పాల్గొన్నారు

# బలిదానాలు వద్దు.. సమన్వయంతో ఉండాలి

**డిసెంబర్ 9 వరకు డెడ్‌లైన్**

**ఇసుక దందా నడిపిస్తుందెవరు?**

**రెండున్నరేండ్లలో రూ.వంద కోట్లు ఎలా సంపాదించావు?**

**నీ కూకట్‌పల్లి బాంబ్ పేలుస్తా..**

**దమ్ముంటే కురుమూర్తి ఆలయం వద్దకు రా.. తేల్చుకుందాం..**

**అక్రమ కేసులకు భయపడం**

**దేవరకద్ర ఎమ్మెల్యేపై మాజీ ఎమ్మెల్యే ఆల ఆగ్రహం**

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 24 (వార్తా వేదిక సూర్య ): 'దేవరకద్ర ఎమ్మెల్యేగా గెలిచి.. రెండున్నరేండ్లలోనే కొల్లూరులో రూ.వంద కోట్లు పెట్టి ఆస్తులు కొన్నవా? లేదా? అంత డబ్బు ఎలా సంపాదించావు? నీ అవినీతి చిట్టా విప్పుతా.. కూకట్‌పల్లి బాంబు నా చేతుల్లో ఉంది బిడ్డా.. జాగ్రత్త.. డిసెంబర్ 9 వరకు టైం ఇస్తున్నా పద్ధతి మార్చుకో.. పెద్ద, చిన్న అనే గౌరవం లేకుండా కేటీఆర్‌ను, హరీశ్‌రావును అనేటంత మొనగాడివా? నీ భాష, అబద్ధపు ప్రచారం ఆపకపోతే మా తడాఖా ఏమిటో చూపుతాం'.. అంటూ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఘాటు గా హెచ్చరించారు.

ఇసుక, మైనింగ్ మాఫి యా వెనుక ఉన్నది నువ్వు, నీ సోదరుడు కాదా..? అని ఆరోపించారు. శుక్రవారం దేవరకద్రలో మీడియాతో ఆయన మాట్లాడుతూ నువ్వు అడ్వకేట్‌గా వచ్చి ఎమ్మెల్యే అయిన త ర్వాత.. కాంట్రాక్టర్ అయ్యావు.. రెండున్నరేండ్లలోనే రూ.100 కోట్లు పెట్టి ఆస్తి సంపాదించింది వాస్తవమా? కాదా?.. ఆధారాలతో సహా బయట పెడతానన్నారు. అది రహస్యమైతే నీ అడ్వకేట్లకు చెప్పు ఇంత తక్కువ టైంలో అన్ని కోట్లు ఎలా వెనకేసుకొచ్చావ్.. ఇదంతా అవినీతి సొమ్ము కాదా? అంటూ ప్రశ్నించారు. నీవు మాట్లాడే భాష



జుగుప్సాకరంగా ఉందన్నారు. దేవరకద్ర నియోజకవర్గానికి ఏదో చేశావన్న బిల్డప్ ఇస్తున్నావని ధ్వజమెత్తారు. ప్రజలు అవకాశం ఇచ్చారని మొదట్లో మేము ఏం అనలేదు.. కానీ మాపై అబద్ధపు ప్రచారం చేస్తున్నావు.. రాజకీయాల్లోకి చదువుకున్న వాళ్లు వస్తే ప్రజలకు మంచి జరుగుతుందని భావించామన్నారు.

పదేండ్లు ఎమ్మెల్యేగా ఉండి సివిల్ ఇంజినీర్‌గా సొం తంగా ఆలోచించి కోయిల్‌సాగర్ ప్రాజెక్ట్ నుం చి గ్రావిటీ కెనాల్ ద్వారా 11 గ్రామాలకు సా గునీరు అందించామన్నారు. పెద్ద వాగు, ఊక చెట్టు వాగుల మీద 36 చెక్‌డ్యాంల నిర్మించి సజీవంగా ఉంచామని గుర్తు చేశారు. కేవలం చెక్ డ్యాంలతో 20వేల ఎకరాలకు రెండు పంటలకు సాగునీరు లభిస్తుందన్నారు. తక్కు వ ఖర్చుతో బండర్‌పల్లి వద్ద చెక్ డ్యాం నిర్మిస్తే ఏడాది పొడవునా నీళ్లు నిలుస్తున్నాయన్నారు. కరివెన రిజర్వాయర్ పాలమూరు ప్రాజెక్టు డిజైన్‌లో లేదు.. తానే స్వయంగా అక్కడ తిరిగి రిజర్వాయర్ నిర్మాణం చేయించేలా కేసీఆర్‌ను ఒప్పించినట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసు లు బనాయించావని మండిపడ్డారు.

స్థానిక ఎమ్మెల్యే తన న్యాయవాద తెలివితో బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు, సెక్షన్‌లు, ఎఫ్ఐఆర్, చార్జ్‌షీట్ ఎలా ఫైల్ చేయాలో పో లీసులకు డైరెక్షన్ ఇస్తున్నారని మండిపడ్డారు. తన పైన కూడా కేసులు బనాయించేందుకు కుట్ర చేస్తున్నారని అక్రమ కేసులకు భయపడేది లేదని తేల్చి చెప్పారు. ఇథనల్ ఫ్యాక్టరీకి సమీపంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కట్టడంతో విద్యార్థులకు నష్టం జరుగుతుందని.. కాలు ష్యం బారిన పడతారని స్థలం మార్చమని అ డిగితే మా కార్యకర్తపై కేసు పెట్టి జైలులో వేశావని ధ్వజమెత్తారు. పదేండ్ల కింద ఉన్న కేసు లు బయటకు తీసి జైలుకి పంపడం చూస్తుం టే.. ఇదెక్కడి దౌర్భాగ్యం అనిపిస్తుందన్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే వాళ్ల మీద కేసులు పెట్టడం చూస్తుంటే రేపు వెంట ఉండే కాంగ్రెస్ నాయకులకు ఇదే గతి పడుతుందని హెచ్చరించారు.

దమ్ముంటే కురుమూర్తి ఆలయం వద్దకు రా..?

'కురుమూర్తి స్వామి సాక్షిగా చెబుతున్నా నల్లమట్టిలో అవినీతి చేయలేదు.. విద్యుత్ బకాయిలు ఎగ్గొట్టలేదు.. దమ్ముంటే నువ్వు చేసిన ఆరోపణలపై చర్చకు కురుమూర్తి స్వా మి ఆలయం వద్దకు రావాలి' అని అల సవాల్ విసిరారు. రిజర్వాయర్లు కట్టాలంటే కోట్ల క్యూబిక్ మీటర్ల నల్ల మట్టి అవసరం ఉంటుందని, చెరువుల్లో మట్టి తీసి రిజర్వాయర్ నిర్మించాం.. నీటి నిల్వ పెంచినం అన్నా రు. మిషన్ కాకతీయలో చెరువుల్లో మట్టి తీస్తే కాంట్రాక్టర్లకు డబ్బులు ఇచ్చినం.. ప్రభుత్వానికి రాయల్టీ కట్టినమని వివరించారు. నేను అవినీతికి పాల్పడలేదని.. నువ్వు ఎమ్మెల్యే అయ్యాక ఆరు గ్యారెంటీలను అమలు చేశావంటే కురుమూర్తి స్వామి వద్దకు వెళ్దాం.. ప్రమాణం చేద్దాం.. అని సవాల్ చేశారు.

100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తానని నువ్వు కురుమూర్తి స్వామి వద్ద బాండ్ పేపర్లు రాసి సంతకం పెట్టావు.. గుర్తులేదా? అంటూ నిలదీశారు. దేవుడు ఎవరిని శిక్షిస్తాడో చూద్దాం.. అని అన్నారు. రెండున్నర ఏండ్లలో నేను ఎన్నో చేశా.. మళ్లీ ఎమ్మెల్యేగా నిలబడితే 50 వేల మెజారిటీతో గెలుస్తా అని ధీమా వ్యక్తం చేశారు. నీ పనితీరుపై నమ్మకం ఉంటే రాజీనామా చేసి పోటీ చేయ్.. మళ్లీ నువ్వు గెలిస్తే నేను జీవితంలో ఎమ్మెల్యేగా మళ్లీ పోటీ చేయనన్నారు. కరివెన 90 శాతం పూర్తి చేస్తే పెండింగ్ పనులు ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు.

నువ్వు అడ్వకేట్‌గా ఉండి వాడరాని భాష మాట్లాడడం ప్రజాప్రతినిధిగా తగదన్నారు. నీ తమ్ముడు చెక్ డ్యాంలు కడితే అప్పుడే కొట్టుకుపోయింది.. మా హయాం లో 36 చెక్ డ్యాములు ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఉన్నాయన్నారు. నియోజకవర్గంలో ప్రతి మండలంలో జోరుగా ఇసుక అక్రమ దందా జరుగుతోంది.. ప్రతి బండికి ఓ రేట్ కట్టి వసూలు చేస్తూ రోజు రూ.లక్షలు చేతులు మారుతున్నాయని ఆరోపించారు. ఎన్నికల అఫిడవిట్‌లో నా ఆస్తుల వివరాలు ఉ న్నా యి.. అవి కాకుండా ఎక్కువ ఉంటే చెప్పు.. ప్రజలకు ఇచ్చేస్తా.. అంటూ సవాల్ చేశారు. నీ ఆస్తుల చిట్టా కూడా నా దగ్గర ఉంది.. త్వర లో ఆధారాలతో సహా బయట పెడతా అని హెచ్చరించారు. నేను నిజాయితీగా రాజకీయాల్లోకి వచ్చాను.. ఎమ్మెల్యే అయ్యానన్నారు.

దేవరకద్రలో ఎక్కడికెళ్లినా కేసీఆర్.. నా ఆనవాళ్లు ఉంటాయి.. అన్నారు. మేము తెచ్చిన పనులకు బోర్డులు పెట్టడం నీకు అలవాటైందని, నీవు కూకట్‌పల్లిలో ఏం చేస్తున్నావో తెలుసు.. భాష మార్చుకోపోతే వీడియోలు, ఫొటోలు బయటికి వస్తాయని.. బాంబు పేలుస్తా బిడ్డా అంటూ హెచ్చరించా రు. సమావేశంలో దేవరకద్ర బీఆర్ఎస్ మం డల అధ్యక్షుడు జెట్టి నర్సింహారెడ్డి, మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్, మాజీ జెడ్పీటీసీ వేణుగోపాల్, పీఏసీసీఎస్ మాజీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, ముడా మాజీ డైరెక్టర్ రాజు, రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు కొండారెడ్డి, నాయకులు సంతోష్‌రెడ్డి, ఆంజనేయు లు, మోహన్‌గౌడ్, బాలరాజు, భాస్కర్‌రెడ్డి, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

## 'ఆస్తి పన్నుపై 5 శాతం రాయితీకి ఇంకా 6 రోజులే గడువు'

**-- నల్లగొండ మున్సిపల్ కమిషనర్ బచ్చలకూరి శరత్‌చంద్ర**

నీలగిరి, ఏప్రిల్ 24 : నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్ను చెల్లింపుపై ప్రభుత్వం అందిస్తున్న 5 శాతం రాయితీ పొందేందుకు కేవలం 6 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయని, ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బచ్చలకూరి శరత్ చంద్ర కోరారు. శుక్రవారం మున్సిపల్ సమావేశ మందిరంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నగర ప్రజలు తమ ప్రాపర్టీ పన్ను బకాయిలను (ఖతీతీఖుతీం) పూర్తిగా చెల్లించి, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పన్నును తక్షణమే చెల్లించి, రాయితీ ప్రయోజనాన్ని పొందాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. పన్నులు సమయానికి చెల్లించడం ద్వారా నగర అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన ఆర్థిక వనరులు సమకూరుతాయన్నారు.

పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, రహదారుల అభివృద్ధి, వీధి దీపాల నిర్వహణ, వర్షపు నీటి కాల్వల శుద్ధి, పర్యావరణ పరిరక్షణ వంటి ప్రాథమిక సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి పన్నుల వసూలు కీలకమని తెలిపారు. పౌరులందరూ ప్రాపర్టీ ట్యాక్స్‌తో పాటు వాటర్ ట్యాక్స్ అలాగే ట్రేడ్ లైసెన్స్ ఫీజులు కూడా ఎలాంటి ఆలస్యం లేకుండా చెల్లించాల్సిందిగా కోరారు. ప్రజల సహకారం లేకుండా నగర అభివృద్ధి సాధ్యం కాదని, ప్రతి పౌరుడు బాధ్యతగా ముందుకు వచ్చి పన్నులు చెల్లించడం ద్వారా నల్లగొండను మరింత పరిశుభ్రమైన, అభివృద్ధి చెందిన నగరంగా తీర్చిదిద్దడంలో భాగస్వాములు కావాలని కోరారు. పౌరులందరూ చివరి తేదీకి ముందుగానే తమ పన్నులను చెల్లించి, ప్రభుత్వం అందిస్తున్న 5 శాతం రాయితీని వినియోగించుకోవడంతో పాటు, నగరాభివృద్ధికి తమ వంతు సహకారం అందించాల్సిందిగా కమిషనర్ కోరారు.

## కదంతొక్కిన కార్మికులు

**పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి**

**మూడోరోజూ కొనసాగిన ఆర్టీసీ సమ్మె**

**ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో నిరసనల జోరు**

**మానవహారాలతో హోరెత్తి..**

**వనపర్తి, కల్వకుర్తి, కొల్లాపూర్‌లో మౌన ప్రదర్శనలతో ర్యాలీలు**

**సమ్మెకు మద్దతు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు**



మహబూబ్‌నగర్, ఏప్రిల్ 24 (వార్తా వేదిక సూర్య ) : ఆర్టీసీ కార్మికులు కదం తొక్కారు. తమ డిమాండ్లు నెరవేర్చాలంటూ చేపట్టిన సమ్మె మూడో రోజుకు చేరింది. ఈ క్రమంలో శుక్రవారం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఆందోళనలు నిర్వహిం చారు. గురువారం నర్సంపేటలో కార్మికుడు శంకర్‌గౌడ్ ఆత్మహత్య చేసుకోవడంతో నిరసనలు మిన్నంటాయి. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వం నిర్బంధాలు విధిస్తున్నా.. వాటిని లెక్క చేయకుండా కార్మికులు ధర్నాల్లో పాల్గొంటున్నారు. వనపర్తి, కొల్లాపూర్, కల్వకుర్తితోపాటు పలు చోట్ల భారీ మానవహారాలు నిర్వహించారు. పాలమూరుతోపాటు మరికొన్ని ప్రాంతాల్లో మౌన ప్రదర్శన నిర్వహించారు. సమ్మెకు బీఆర్ఎస్ మద్దతు తెలిపింది. వనపర్తిలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి కార్మికులకు మద్దతు తెలిపారు. కల్వకుర్తిలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, నాగర్‌కర్నూల్‌లో రాష్ట్ర నేత నాగం శశిధర్‌రెడ్డి స్థానిక నాయకులతో కలిసి సమ్మెకు సంఘీభావం తెలియజేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనం చేయాలని, పీఆర్సీ వెంటనే అమలు చేయాలంటూ పలువురు డిమాండ్ చేశారు. ప్రభుత్వం, యాజమాన్యం ఎంత నిర్బంధం విధించినా అంతకన్న రెట్టింపు వేగంతో ఉద్యమం కొనసాగి స్తామని పలువురు కార్మికులు హెచ్చరించారు.

# అమరుడికి అమర్యాద!

**శంకర్‌గౌడ్ పార్థివదేహాన్ని రోడ్డుపై ఈడ్చుకెళ్లిన బీజేపీ నేతలు**

**ఆర్టీసీ డ్రైవర్‌కు నివాళుల పేరుతో రాజకీయం**

**అమానవీయంగా ప్రవర్తించిన బీజేపీ నేతలు**

**పార్థివదేహాన్ని ఫ్రీజర్ నుంచి బయటకు లాగి**

**ఎండలో నడిరోడ్డుపైనే ఈడ్చుకెళ్లిన దారుణం**

**డిపోదాకా తీసుకెళ్లే యత్నం.. పోలీస్ చోద్యం**

**వదిలిపెట్టాలంటూ కుటుంబసభ్యుల వేడుకోలు**

**కార్మికుల ఆగ్రహంతో వెనక్కితగ్గిన నాయకులు**

**నర్సంపేటలో రోజంతా హైడ్రామా.. ఉద్రిక్తత**

**రాష్ట్రవ్యాప్తంగా కొనసాగిన కార్మికుల నిరసనలు**

వరంగల్, ఏప్రిల్ 24 (వార్తా వేదిక సూర్య ) : అమానవీయం.. దారుణం. ఆత్మబలిదానం చేసుకున్న నర్సంపేట డిపో ఆర్టీసీ డ్రైవర్ శంకర్‌గౌడ్‌కు నివాళులర్పించే ముసుగులో బీజేపీ నేతలు అమర్యాదగా ప్రవర్తించిన తీరు అత్యంత హేయం. ఎవరైనా చనిపోతే సంప్రదాయబద్ధంగా అంతిమ వీడ్కోలు పలికేటప్పుడు ఇంటి నుంచి శ్మశానం వరకు నలుగురు మనుషులు చేరి తమ భుజాలపై మోసి అభిమానం చాటుకోవడం ఆనవాయితీ.

ఇంటి నుంచి బయల్దేరినప్పటి నుంచి ముఖంపై ఎండ, వాన నుంచి పశుపక్ష్యాదుల నుంచి రక్షణ కోసం గొడుగు పడుతూ చివరి చితికి నిప్పు పెట్టే తంతు దాకా పూర్తి గౌరవప్రదంగా సాగనంపుతారు. అలాంటిది ఆర్టీసీ డ్రైవరన్న శంకర్‌గౌడ్ మృతదేహం పట్ల కేంద్ర మంత్రి బండి సంజయ్, ఆయన అనుచరగణం వ్యవహరించిన తీరు.. అమరుడి ఆత్మక్షోభించిందో! ఎంత తల్లడిల్లిందో!! నివాళి పేరుతో 'బండి' చేసిన శవరాజకీయం అందరినీ ఆగ్రహానికి గురిచేసింది.

కుటుంబ సభ్యులు, బంధువులు, సహచర ఆర్టీసీ కార్మికులు, పట్టణవాసులు, పోలీసులు ఇలా అందరూ చూస్తుండగానే మృతదేహాన్ని గొరగొరా ఈడ్చుకెళ్లిన తీరు అందరినీ కలచివేసింది. ఆ దృశ్యాలను చూసిన ప్రతి ఒక్కరూ గద్గద స్వరంతో 'అయ్యో బిడ్డా!' అని కన్నీటిపర్యంతం అయ్యారు. వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని ముత్తోజిపేటలో చోటుచేసుకున్న ఈ పరిణామం స్థానికంగా అక్కడున్నవాళ్లకే కాదు, ఆ దృశ్యాలు వివిధ మాధ్యమాలలో చూసిన వారు కన్నీటిపర్యంతమ్యారు.

కాంగ్రెస్ సర్కార్‌కు ఇంత కాఠిన్యమా?



ఒంటిపై పెట్రోల్ పోసుకొని అందరూ చూస్తుండగానే నిప్పంటించుకొని డ్రైవర్ శంకర్‌గౌడ్ ఆత్మబలిదానం అయ్యారు. ఈ ఘటన రాష్ట్రంలో సంచలనం రేపింది. మృతదేహాన్ని పోలీసు పహారా నడుమ హైదరాబాద్ నుంచి నర్సంపేటకు తీసుకొచ్చారు. సహచర కార్మికులు తమ ఆత్మీయుడి మృతదేహాన్ని డిపో వద్దకు తరలించాలని పోలీసులను ప్రాధేయపడ్డారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, కార్మిక, ప్రజాసంఘాల ప్రతినిధులు సైతం వారి విజ్ఞప్తిని మన్నించాలని వేడుకున్నా ప్రభుత్వం ఒప్పుకోదని పోలీసులు నిరాకరించారు. శాంతియుతంగానే తాము శంకర్‌గౌడ్‌కు నివాళులు అర్పిస్తామని కార్మికులు వాగ్దానం చేశారు.

తాము అసలు డిపో దగ్గరికే రామని బీఆర్ఎస్ స్పష్టమైన హామీ ఇచ్చింది. అయినా కాంగ్రెస్ సర్కార్ తాను ఎక్కిన కాఠిన్యం మెట్టు దిగలేదు. ఇంటిచుట్టూ పోలీసుగస్తీ తన మృతదేహానికి కాపాలాగా ఉంది. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, సన్నిహితులు, ఆత్మీయులు, ప్రజాసంఘాల ప్రతినిధులు ఇలా అందరూ మృతదేహం చుట్టే గుమిగూడి ఉన్నారు. ఇదే సమయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ నేతృత్వంలోని బీజేపీ శ్రేణులు పంతానికి పోయారు.

నివాళులు అర్పించినట్టే అర్పించి శంకర్‌గౌడ్ మృతదేహాన్ని తమ రాజకీయ వస్తువులా ఎంచుకున్నారు. ఫ్రీజర్‌లో 80శాతం కాలిన మృతదేహాన్ని 43 డిగ్రీల మాడుపగిలే ఎండలో గొరగొరా గుంజుకుపోయారు. ఇంటిముందర వేసిన టెంట్ నుంచి అంద రూ చూస్తుండగానే దాయాదుల ఆస్తి తగాదాల్లో ఒక వస్తువులా శంకర్‌గౌడ్ మృతదేహాన్ని రెండు మూడు వందల మీటర్ల వరకు ఎత్తుకెళ్లి అమర్యాదగా ప్రవర్తించారు. కమురు వాసన కొడుతున్నా తన మృతదేహాన్ని కాల్చిన దానికంటే తీవ్ర ఎండకు తనువును కాల్చివేస్తుంటే అమరుడు ఎంత విలవిల్లాడాడో! శం కర్‌గౌడ్ మృతదేహంపై బీజేపీ నాయకులు కనికరం లేకుండా ప్రవర్తించినందుకు ఎంత క్షోభించిందో.

## కలెక్టరేట్ వద్ద రైతుల నిరసన

గద్వాల, ఏప్రిల్ 24 : జిల్లాలో వడగండ్ల వానతో పంట నష్టపోయిన రైతులను రేవంత్‌రెడ్డి సర్కారు ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం అయిజ మండలం ఉప్పల గ్రామానికి చెందిన రైతులు కలెక్టరేట్ వద్ద వరి కొయ్యలు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. వీరికి బీఆర్ఎస్ నాయకులు నాగర్‌దొడ్డివెంకట్రాములు, కురువపల్లయ్య మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రైతులతో కలిసి వారు మాట్లాడారు. ఈనెల 22వ తేదీన జిల్లాలో కురిసిన వడగండ్ల వానకు అయిజ, రాజోళి, వడ్డేపల్లి మండలాల్లో వందల ఎకరాల్లో వరి పంటకు నష్టం జరిగిందన్నారు. వానకు గింజలు రాలిపోయాయన్నారు.

వడగండ్ల వాన, ఈదురు గాలులకు అయిజ, రా జోళి, వడ్డేపల్లి మండలంలోని ఉప్పల, చిన్నతాండ్రపాడ్, నౌరోజీ క్యాంప్, నసనూర్, మాన్‌దొడ్డి, పులికల్, రాజాపురం, కొత్తపల్లి తదితర గ్రామాల్లో రైతులు సాగు చేసిన వరి పంటకు తీవ్రనష్టం జరిగిందన్నారు. ప్రభుత్వ అంచనాల ప్రకారం 2వేల ఎకరాల్లో పంట పూర్తిగా పాడైపోయిందన్నారు. ఎకరాకు 30 బస్తాలు పండే వరి ధాన్యం చేతికి వచ్చే సమయంలో నేలపాలై రైతులు నష్టపోయారని చెప్పారు. ప్రభుత్వం రైతులను ఆదుకోకపోతే వారికి ఆత్మహ్యతలే శరణ్యమన్నారు. గత వానకాలంలో అధిక వర్షాలతో నష్టపోయారని, ప్రస్తుత యాసంగిలో పంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షం కురువడంతో పం ట నష్టపోయి రైతులు అప్పుల పాలయ్యారన్నా రు.

ప్రభుత్వం వెంటనే స్పందించి పంట నష్టపోయిన రైతులను గుర్తించి వారికి వెంట నే నష్టపరిహారం అందించాలని డిమాండ్ చే శారు. అనంతరం కలెక్టరేట్ ఏవో భూపాల్‌రెడ్డికి రైతులతో కలిసి వినతిప్రతం అందజేశారు. నిరసన కార్యక్రమంలో రైతులు రవికుమార్‌రెడ్డి, కృష్ణయాదవ్, వీరేశ్, తిమ్మప్ప, వి నయ్, వినోద్, లింగప్ప, రాజు, జమ్మన్న, భీ మన్న, రామకృష్ణ, సురేశ్, భీముడు, పరశురాముడు, శివరాజు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఎండల తీవ్రత

హైదరాబాద్, ఏప్రిల్ 24 (వార్తా వేదిక సూర్య ):



రాష్ట్రవ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి. సాధారణ ఉష్ణోగ్రతల కంటే 4 నుంచి 5 డిగ్రీలు అధికంగా నమోదు కావడంతో ఇండ్ల నుంచి జనం బయటకు రావడానికి భయపడుతున్నారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఒక ప్రకటన విడుదల చేసింది. వచ్చే రెండ్రోజులు పలు జిల్లాల్లో 44 డిగ్రీల కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నదని హెచ్చరించింది.

ఈ నేపథ్యంలో 33 జిల్లాలకు ఆరెంజ్ అలర్జ్ జారీ చేసినట్టు తెలిపింది. శుక్రవారం అత్యధికంగా నిర్మల్ జిల్లాలో 44.4 డిగ్రీలు నమోదు కాగా, ములుగులో 44.3, జగిత్యాలలో 44.1 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్టు వెల్లడించింది. ఈ ఏడాది వర్షాకాలం ముందే ప్రారంభం కానున్నట్టు వాతావరణ శాఖ వెల్లడించింది.

## బస్సును ఢీకొట్టిన లారీ 12 మందికి గాయాలు

**నిజామాబాద్ జిల్లాలో ఘటన**

జక్రాన్‌పల్లి, ఏప్రిల్ 24:ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో నడుపుతున్న ప్రైవేట్ బస్సులు ప్రజల ప్రాణాల మీదకు తెస్తున్నాయి. నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లి మండలం అర్గుల్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం తప్పింది. శుక్రవారం రాత్రి ఆర్మూర్ డిపోకు చెందిన ప్రైవేట్ బస్సు డ్రైవర్ కమ్ ఓనర్ అరుణ్‌కుమార్ 20 మంది ప్రయాణికులతో కామారెడ్డి నుంచి ఆర్మూర్‌కు బయల్దేరారు.

అర్గుల్ వద్ద ప్రయాణికులను దింపడానికి బస్సును ఆపి, తిరిగి జాతీయ రహదారిపైకి వస్తుండగా, వెనుక నుంచి వచ్చిన లారీ ఢీకొట్టింది. ఆ లారీని వెనుకాలే వస్తున్న మరో లారీ ఢీకొట్టింది. దీంతో బస్సులోని 12 మంది గాయపడగా, హుటాహుటిన ఆర్మూర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

# పోలింగ్ బూత్ వద్దకు వచ్చిన పెద్ద ఏనుగు

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లో తొలిదశ ఓటింగ్ సందర్భంగా పోలింగ్ బూత్ వద్దకు పెద్ద ఏనుగు వచ్చింది. దానిని చూసి ఓటర్లు భయాందోళన చెందారు. అయితే ఆ ఏనుగు ఎలాంటి ఇబ్బంది, హాని తలపెట్టలేదు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. పశ్చిమ బెంగాల్‌లోని ఝార్‌గ్రామ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. గురువారం తొలి దశ ఎన్నికలు జరిగాయి. అయితే పోలింగ్ జరుగుతుండగా పెద్ద ఏనుగు వచ్చింది. జితుసోల్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసి పోలింగ్ కేంద్రం వద్దకు అది చేరుకున్నది.ఎం కాగా, ఓటు వేసేందుకు వచ్చిన జనం ఆ ఏనుగును చూసి కొంత భయాందోళన చెందారు. అయితే ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరుగలేదు. కొంతసేపు తర్వాత అది అక్కడి నుంచి వెళ్లిపోయింది. కొందరు వ్యక్తులు తమ మొబైల్ ఫోన్లలో ఆ ఏనుగు వీడియోను రికార్డ్ చేశారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.



# ఆర్టీసీ కార్మికులకు అండగా బీజేపీ

▶▶ **పట్టణ కమిటీ అధ్యక్షుడు కర్రే ప్రవీణ్**

**యాదగిరిగుట్ట ఏప్రిల్ 24 (వార్త వేదిక సూర్య) :** డిపో ముందు ధర్నా చేస్తున్న టీజీఎస్ఆర్టీసీ ఉద్యోగుల కి భారతీయ జనతా పార్టీ తరుపున సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీ ఊట్కూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ, టీజీఎస్ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని 41 రోజుల నోటీసు ఇచ్చినప్పటికీ సమస్యను పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను చిన్నచూపు చూస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో విఫలమయ్యారని అన్నారు, కార్మికుల డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే, బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళనలను తీవ్రతరం చేస్తామని, కార్మికులతో కలిసి నిరసనలకు దిగుతామని హెచ్చరించారు, టీజీఎస్ఆర్టీసీ సమ్మెలో భాగంగా పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయిన కోల శంకర్ గౌడ్ ఫోటో కి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు, అతని కుటుంబానికి 5 కోట్ల ఎక్స్ ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి అని అన్నారు. ఈ కార్యక్రమలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం భాస్కర్, తుమ్మల మురలీధర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శులు కదూరి అచ్చయ్య, చందా మహేందర్ గుప్తా, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శులు కమిటీకారి కృష్ణ, తడిసిన మల్లా రెడ్డి, జిల్లా కోశాధికారి సోమా నర్సయ్య, జిల్లా కార్యాలయ కార్యదర్శి మంగు నర్సింహా రావు, జిల్లా బిజెపి కౌన్సిల్ మెంబర్ చంద్ర మౌళి , నరేష్, అశోక్, సత్యం, శ్యామ్, లెంకల పల్లి శ్రీను జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాలా కుమార్, సోషల్ మీడియా కన్వీనర్ ఉదయ్ కుమార్, నరేందర్ రెడ్డి, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# హైకోర్టు తీర్పు హర్షనీయం

**- బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం**

**రామన్నపేట,ఏప్రిల్ 24 (వార్తా వేదిక సూర్య) :** రామన్నపేట మండల కేంద్రంలో మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో మాజీ సీఎం కేసీఆర్ మరియు హరీష్ రావులకు హైకోర్టులో ఊరట లభించడం హర్షనీయమని కోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు అని మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం తెలిపారు మాజీ సీఎం కేసీఆర్ అపర భగీరథుడిలా కాళేశ్వరం ప్రాజెక్టుకు రూపకల్పన చేసి నిర్మించారని గుర్తు చేశారు ప్రాజెక్టు ద్వారా రైతులకు గణనీయమైన పంటల దిగుబడి సాధించారని చెప్పారు కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణ సస్యశ్యామలమైందని తాగు సాగు పారిశ్రామిక అవసరాలను తీర్చడంలో కాళేశ్వరం ప్రాజెక్టు కీలకంగా మారిందని తెలియజేసినారు కాంగ్రెస్ ప్రభుత్వం అసత్య ప్రచారాలు మానుకొని కుంగిపోయిన మేడిగడ్డ మరమ్మత్తులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందేలా కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నీల దయాకర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు సర్పంచులు కంభంపాటి శ్రీనివాస్ ఈడెం శ్రీనివాస్ మాజీ ఎంపిటీసీలు వేమవరం సుధీర్ బాబు పున్న వెంకటేశం ఎండి అమీర్ జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం బద్దుల రమేష్ ఎస్.కె చాంద్ యువజన విభాగం మండల అధ్యక్షుడు బత్తుల వెంకన్న నాయకులు బొడ్డు అల్లయ్య పిట్టె కృష్ణారెడ్డి జెట్టి సైదులు బొలుగుల కృష్ణ నల్ల సైదులు బొడ్డుపల్లి రాజు కోనూరు లింగస్వామి ఎండి మోసబ్ వర్కల మల్లేశం పావిరాల నరసింహ కర్రె శీను పందుగ వెంకన్న తదితరులు పాల్గొనడం జరిగింది.



# హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు

**మోత్కూరు ఏప్రిల్ 24 (వార్త వేదిక సూర్య):** కాళేశ్వరం ప్రాజెక్టు పై కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పిసి ఘోష్ కమీషన్ నివేదిక అంతా తప్పుతడక అని ఈ రిపోర్ట్ ప్రకారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీమంత్రి హరీష్ రావు పై ఏలాంటి చర్యలు తీసుకోకూడదని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తీర్పు ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంప పెట్టు లాంటిదని బారాస మండల అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కెసిఆర్ హరీష్ రావులను బదనాం చేసేందుకే కమీషన్ వేసి ప్రజాధనం లూటీ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అనేక తప్పుడు వాగ్దానాలతో ప్రజల మభ్యపెట్టి కాలయాపన చేసి అధికారంలోకి వచ్చిందన్నారు. ఈ సమావేశంలో బారాస పట్టణ అధ్యక్షులు జంగ శ్రీను, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ కొణతం యాకుబ్ రెడ్డి, భారాస మండల ప్రధాన కార్యదర్శి గిరగాని శ్రీనివాస్, రైతుబంధు సమితి మండల మాజీ అధ్యక్షులు కొండ సోంమల్లు,మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, స్థానిక నాయకులు గజ్జి మల్లేశం,మర్రి అనిల్ కుమార్, దబ్బేటి శైలజ, పానుగుల్ల కృష్ణమూర్తి, కంచర్ల క్రాంతి కుమార్ రెడ్డి,బుశిపాక గణేష్,అన్నందాసు విద్యాసాగర్, కోక బిక్షం, బందేల శ్రీను, మొరిగాల శ్రీను,పొన్నెబోయిన మత్స్యగిరి,,యశ్వంత్, శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# డ్రైవర్ శంకర్ మృతిపై సంతాపం తెలిపిన ఆర్టీసీ జె ఏ సి కార్మికులు




**యాదగిరిగుట్ట ఏప్రిల్ 24 (వార్త వేదిక సూర్య):** తెలంగాణలో ఆర్టీసీ కార్మికుల సమ్మె తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. సమస్యల పరిష్కారం కోరుతూ నిరసన తెలుపుతున్న ఆర్టీసీ కార్మికులు, నర్సంపేట డిపోకు చెందిన డ్రైవర్ కోల శంకర్ గౌడ్ (55) ఆత్మహత్యాయత్నం చేసి మృతి చెందాడు. ఆ కార్మికుడుకి శ్రద్ధాంజలి తెలుపుతూ యాదగిరిగుట్ట ముఖద్వారం నుండి అమరవీరుల స్తూపం వరకు ర్యాలీ నిర్వహించిన టిజిఎస్ ఆర్టీసీ కార్మికులు, యాదగిరిగుట్ట డిపో ముందు జె ఏ సి కమిటీ తరుపున ఘన నివాళులు అర్పించారు. గురువారం (ఏప్రిల్ 23, 2026) ఆర్టీసీ జేఏసీ పిలుపు మేరకు నర్సంపేట డిపో వద్ద జరిగిన మహాధర్నాలో శంకర్ గౌడ్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున 2:30 గంటల ప్రాంతంలో హైదరాబాద్‌లోని కంచన్‌బాగ్ డీఆర్‌డీవో ఆస్పత్రిలో ఆయన తుదిశ్వాస విడిచారు. శంకర్ గౌడ్ మృతితో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆర్టీసీ కార్మిక సంఘాలు ఆస్పత్రి వద్ద నిరసన తెలిపారు.శంకర్ గౌడ్ మరణానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి, ఆయన కుటుంబానికి రూ. 1 కోటి ఎక్స్‌గ్రేషియా, ఉద్యోగం ఇవ్వాలని కోరాయి.కార్మికులు ఎవరూ తీవ్ర నిర్ణయాలు తీసుకోవద్దని,చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకుందామని ప్రభుత్వం కోరిందని సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కార్మికులు జె ఏ సి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శంకర్‌గౌడ్ మృతిపై సర్పంచ్ అలకుంట్ల సుధాకర్ దిగ్భ్రాంతి

**గుండాల,ఏప్రెల్ 24 (వార్తవేదిక సూర్య) :** ఆర్టీసీ శంకర్‌గౌడ్ మృతిపై సర్పంచ్ అలకుంట్ల సుధాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, ఇది ముమ్మాటికీ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని, ప్రభుత్వ హత్యేనని ఆరోపించారు. ఆర్టీసీ కార్మికులు చాలా కాలంగా తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నప్పటికీ, ప్రభుత్వం వాటిని పట్టించుకోకపోవడం వల్లే ఈ దుర్ఘటన చోటుచేసుకుందని అన్నారు.కార్మికుల ఆర్థిక ఇబ్బందులు, ఉద్యోగ భద్రతపై ఉన్న అనిశ్చితి, వేతనాల సమస్యలు వంటి అనేక అంశాలు వారిని తీవ్ర మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, నిర్లక్ష్యంగా వ్యవహరించడం విచారకరమని విమర్శించారు.



ఇకపై అయినా ప్రభుత్వం మేల్కొని, ఆర్టీసీ కార్మికుల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని త్వరితగతిన పరిష్కరించాలని సర్పంచ్ అలకుంట్ల సుధాకర్ డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి తగిన న్యాయం చేయాలని, ఆర్థిక సహాయం అందించాలని కోరారు. లేదంటే కార్మిక వర్గంలో అసంతృప్తి మరింత పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

# శంకర్ గౌడ్ కుటుంబానికి 50 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలి

▶▶ **భాజపా మండల అధ్యక్షులు మధుసూదన్ యాదవ్ డిమాండ్**




**మోత్కూరు, ఏప్రిల్ 24 (వార్త వేదిక సూర్య ):** ఆర్టీసీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం సమ్మె చేస్తున్న క్రమంలో తమ సమస్యలను నెరవేర్చడం లో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరు పట్ల మనస్థాపం చెంది వరంగల్ జిల్లా నర్సంపేట డిపోకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ తన ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారని భాజపా మండల అధ్యక్షులు గూదే మధుసూదన్ యాదవ్ ఆరోపించారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఆర్టీసీని ప్రభుత్వం విలీనం చేస్తుందని, ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే అమలు చేస్తామని హామీలిచ్చి నెరవేర్చటంలో పూర్తిగా విఫలమైందన్నారు. శంకర్ గౌడ్ ఆత్మహత్య కాదు..అని ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యానేనని పేర్కొన్నారు. ప్రభుత్వం వైఫల్య కారణంగా ఆత్మహత్య పాల్పడిన శంకర్ గౌడ్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం 50 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని మధుసూదన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు గుంటి సతీష్,నర్సింగ్ మహేష్, బండ నర్సిరెడ్డి,నాయిని ఉపేందర్, నల్లపోగుల వెంకన్న,బండ నర్సింహ్మ బత్తిని సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# హమాలీ కార్మికులుగా మారుతున్న నిరుద్యోగులు




**మోత్కూరు, ఏప్రిల్ 24 ( వార్త వేదిక సూర్య ):** రాష్ట్రంలో అనేక గ్రామాలలో యువతకు ఉపాధి అవకాశాలు లేక హమాలీ కార్మికులుగా మారుతున్నారని డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని పాటిమట్ల గ్రామంలో డివైఎఫ్ఐ సభ్యత నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం వచ్చిన తర్వాత నిరుద్యోగ యువతపై గ్రామీణ స్థాయి యువతపై కేంద్రీకరణ తగ్గి ఉపాధి అవకాశాలు కల్పించకపోవడంతో అడ్డమీది కూలీలుగా హమాలీకార్మికులు, వివిధ దుకాణాలలో గుమాస్తాలుగా యువత మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే యూత్ డిక్లరేషన్ అమలు చేస్తామని చెప్పి డిక్లరేషన్ లో అమలు చేస్తామని చెప్పినట్లుగా హామీలలో ఏ ఒక్కటి కూడా నేటికీ నెరవేర్చలేదన్నారు. గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా నిరుద్యోగ యువతను మోసం చేస్తుందని,రానున్న రోజుల్లో గత ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందని వెంకటేష్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు కురిమేటి రాజ్ కుమార్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ గౌడ్ ఆత్మహత్య... ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే

**మోత్కూరు, ఏప్రిల్ 24( వార్త వేదిక సూర్య);** నర్సంపేట ఆర్టీసీ బస్ డిపో డ్రైవర్ గా పనిచేస్తున్న శంకర్ గౌడ్ ఆత్మహత్య చేసుకోవడానికి కారణమైన ముమ్మాటికి ప్రభుత్వ హత్య నేనని భారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ మదర్ ఆరోపించారు. శుక్రవారం ఆయన మోత్కూరులో " వార్త వేదిక సూర్య" ప్రతినిధితో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. తమ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం జాప్యం చేయడానికి నిరసిస్తూ శంకర్ గౌడ్ ఆత్మ బలిదానానికి పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆత్మ బలరానికి పాల్పడిన శంకర్ గౌడ్ కుటుంబానికి కోటి ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని మదర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# తెలంగాణ ఎస్సీ అండ్ ఎస్టీ జిల్లా అధ్యక్షులుగా ఏంఆర్ రవిందర్ సెక్రటరీ బోట్ల రాజేశ్వర్

▶▶ **భువనగిరి డివిజన్ అధ్యక్షులు గా బాలెంల దుర్గయ్య సెక్రటరీ కే యాదగిరి ఏకగ్రీవంగా ఎన్నిక**

**యాదాద్రి భువనగిరి/వార్త వేధిక సూర్య :** యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ అండ్ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రిజిస్ట్రేషన్ నెంబర్ 202/2010 యాదాద్రి భువనగిరి జిల్లా సర్వసభ్య సమావేశం భువనగిరి ఎల్లమ్మ టెంపుల్ దగ్గర అచ్యుత్ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర సెక్రటరీ జనరల్ మాతంగి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఆయనతో పాటు టీజీస్పడీసీల్ కంపెనీ సెక్రటరీ ఎస్ .రాములు ట్రాన్స్కో ప్రెసిడెంట్ పి రాజనర్సు,సరూర్ నగర్ ప్రెసిడెంట్ పి రవీందర్ హప్సిగూడ సర్కిల్ ప్రెసిడెంట్ ఇ జనార్ధన్ భువనగిరి ఏ ఇ సాయి కృష్ణ ఆధ్వర్యంలో యాదాద్రి జిల్లా మరియు భువనగిరి డివిజన్ నూతన కమిటీ ఏకగ్రీవంగాఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర సెక్రటరీ జనరల్ మాతంగి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ అసోసియేషన్ కార్మికుల పక్షపాతిగా పనిచేస్తూ ట్రేడ్ యూనియన్లకు దీటుగా కార్మికుల సమస్యలపై పోరాడుతుందని గుర్తు చేశారు. యాదాద్రి భువనగిరి



జిల్లా అధ్యక్షులుగా ఎం ఆర్ రవీందర్ జిల్లా సెక్రెటరీగా బొట్ల రాజేశ్వర్ వైస్ ప్రెసిడెంట్లు గా వంగాల మల్లేష్, ఆడెపు శ్రీకాంత్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహా నాయక్ ,అసిస్టెంట్ సెక్రెటరీగా నల్ల మహేష్ , జిల్లా చీఫ్ అడ్వాయిజర్ గా సి హెచ్ పాపులు ,ట్రెజరర్ ఎం లింగ య్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ జి సిద్దేశ్వర్ ,ఎగ్జిక్యూటి వ్ మెంబర్ గా రమేష్, జయరాజు లను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు..భువనగిరి డివిజన్ అధ్యక్షులుగా బాలెంల దుర్గయ్య, డివిజన్ సెక్రెటరీగా కందుకూరు యాదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ బొట్ల నరేష్,వైస్ ప్రెసిడెంట్ పొడిచేటి మహేష్, గోవర్ధన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బద్దుల శివ, ట్రెజరరు భూపతి మల్లేష్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా నరసింహ, భరత్ తదితరులు ను ఎన్నుకోవడం జరిగింది.

యాదాద్రి భువనగిరి
సంపుటి : 1 సంచిక : 329
వార్త వేదిక సూర్య
|| యాదాద్రి భువనగిరి శనివారం, ఏప్రిల్ 25, 2026 ||

# మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో బీర్ల టీమ్



**యాదగిరిగుట్ట ఏప్రిల్ 24 (వార్త వేదిక సూర్య) :** ఎండల తీవ్రత విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో, భక్తుల సౌకర్యార్థం బీర్ల టీమ్ ఆధ్వర్యంలో చల్లని మజ్జిగ పంపిణీ చేశారు. అలాగే సైదాపురం గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు, ఉపాధి హామీ పనుల్లో ఉన్న కూలీలకు మజ్జిగ బాటిల్స్ అందజేసి వారి దాహం తీర్చారు . ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ ఆత్మ బలి దానాలు చేసుకోవడం కోసం కాదు

**▸▸ బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు గుండు ముత్తయ్య గౌడ్**





**యాదాద్రి భువనగిరి ఏప్రిల్ 24 (వార్త వేదిక సూర్య) :** సమ్మె చేస్తున్న ఆర్టీసీ కార్మికులు తీవ్రమైన ఆందోళనతో , ఉ ద్వేగానికి లోనై ఆత్మహత్య ప్రయత్నాలకు వెళ్ళడం అత్యంత బాధాకరమని భువనగిరి మండల బిఆర్ఎస్ పార్టీ ఉ పాధ్యక్షులు గుండు ముత్తయ్య గౌడ్ అన్నారు. తెలంగాణ అమరులు తమ పోరాటాలతో సాధించిన తెలంగాణ , తిరిగి సమస్యలతో ఆత్మ బలి దానాల కోసం కాదు. కార్మిక సోదరులారా , తెలంగాణ బిడ్డలైన మీలో ఎవరు ఇటువంటి దుఃఖానికి గురైనా , తెలంగాణ యావత్ ప్రజానీకం మొత్తం కలతతో బాధపడుతుంది. దయచేసి ఎవ్వరూ ఇటువంటి చర్యలకు పాల్పడవద్దని చేతులెత్తి వేడుకుంటున్నాను. ఆత్మహుతి ప్రయత్నం చేసుకొన్న నర్సంపేట సోదరుడు శంకర్ గౌడ్ చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతునికి గౌడ కులస్తుల తరపున జోహార్లు తెలుపుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నాము. ఆర్టీసీ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చే వరకు వారు చేస్తున్న సమ్మెకు మద్దతుగా నిలిచి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉ ంటుందన్నారు. ప్రభుత్వం తక్షణమే ఈ సమస్యను పరిష్కరించి, పరిస్థితిని చక్కదిద్దాల్సిన బాధ్యత వహించాలని భువనగిరి బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు గుండు ముత్తయ్య గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# విద్యుత్ ఎస్సీ , ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ' బొట్ల నరేష్ ' ఎన్నిక



**మోటకొండూరు,ఎప్రిల్ 24(వార్త వేధిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ అండ్ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (రిజిస్ట్రేషన్ నెం. 202/2010) నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భువనగిరి ఎల్లమ్మ టెంపుల్ సమీపంలోని అచ్యుత్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన జిల్లా సర్వసభ్య సమావేశంలో మోటకొండూరు మండల కేంద్రానికి చెందిన బోట్ల నరేష్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అసోసియేషన్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ మాతంగి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో జిల్లా మరియు భువనగిరి డివిజన్ కమిటీలను ప్రకటించారు.జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన బోట్ల నరేష్ ను రాష్ట్ర నాయకులు మరియు తోటి ఉద్యోగులు ఘనంగా సన్మానించారు.వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన బోట్ల నరేష్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యుత్ రంగంలోని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల హక్కుల కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# స్వామివారి సన్నిధిలో పోలీస్ కమిషనర్ సజ్జనార్

**యాదగిరిగుట్ట ఏప్రిల్ 24 (వార్త వేదిక సూర్య) :** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసిం హ స్వామి వారిని శుక్రవారం తెలంగా ణ హైదరా బాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయా నికి వచ్చిన ఆయనకు కు ఆలయ అర్చకులు ఆలయ సాంప్రదాయ ప్రకారం స్వాగతం పలికారు. అనంతరం గర్భగుడిలో స్వయంభు నారసింహుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధానాలయ ముఖ మంటపంలో ఉత్సవమూ ర్తులకు అష్టోత్తర పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు స్థానాచార్యులు కాండూరి వెంకటాచార్యులు, సురేంద్ర చార్యులు ఆధ్వర్యంలో వేద ఆశీర్వచనం చేయగా సూపరిండెంట్ రాజన్ బాబు స్వామివారి లడ్డు ప్రసాదం, చిత్రపటాన్ని అందజేశారు. వీరి వెంట ఎస్పీఎఫ్ ఆర్ ఐ శేషగిరిరా వు, టౌన్ సిఐ భాస్కర్, సత్యనారాయణ, ఎస్పీఎఫ్ సిబ్బంది నందు నాయక్, కృష్ణ తదితరులు ఉన్నారు.





# భక్తాంజనేయ స్వామి ఆలయంలో భక్తుల కోసం చైర్మన్ బత్తిని మహేష్ గౌడ్ స్వంత నిధులతో నల్లాలు ఏర్పాటు ప్రశంసనీయం



**గుండాల, ఏప్రిల్ 24( వార్తా వేదిక సూర్య)** సుద్దాల శ్రీశ్రీశ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో ఆలయ చైర్మన్ బత్తిని మహేష్ గౌడ్ తన సొంత నిధులతో నల్లాల బిగింపు పనులు చేపట్టడం ఎంతో అభినందనీయం. ఆలయానికి రోజూ పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వస్తుండటంతో, తాగునీటి సౌకర్యం అవసరం ఎక్కువగా ఉండేది. ఈ విషయాన్ని గుర్తించిన మహేష్ గౌడ్ భక్తులు ఇబ్బందులు పడకుండా ముందడుగు వేసి, నల్లాల ఏర్పాటు చేయించడం విశేషం.ఈ నల్లాల ద్వారా భక్తులకు శుభ్రమైన తాగునీరు అందుబాటులోకి రావడంతో, ఆలయ ప్రాంగణంలో మరింత సౌకర్యవంతమైన వాతావరణం ఏర్పడింది. ముఖ్యంగా వేసవి కాలంలో ఈ సదుపాయం భక్తులకు ఎంతో ఉ పయోగపడుతోంది. సేవా భావంతో చేసిన ఈ పని ఆయన సమాజపట్ల ఉన్న బాధ్యతను తెలియజేస్తోంది.ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాల కోసం నిరంతరం కృషి చేస్తున్న మహేష్ గౌడ్ సేవలు స్థానిక ప్రజల ప్రశంసలు అందుకుంటున్నాయి.

ఆయన చేసిన ఈ మంచి పని ఇతరులకు కూడా ప్రేరణగా నిలుస్తుందని చెప్పాలి. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ ఆలయాన్ని మరింత అభివృద్ధి పరచాలని భక్తులు ఆశిస్తున్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి : సిపిఐ

**వలిగొండ, ఏప్రిల్ 24( వార్తా వేదిక సూర్య)** వలిగొండ మండలంలోని గోపరాజు పల్లి మార్కెట్ యార్డును- పిఏసిఏస్ఏ భారత కమ్యూని స్టు పార్టీ మండల సమితి ఆధ్వర్యంలో సందర్శిం చారు. సిపిఐ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వా మి మాట్లాడుతూలి ఏప్రియల్ మొదటి వారం నుండి మార్కెట్లోకి దాన్యం రావడం జరిగింది. ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు చేయకపోవడం వలన రైతులు చాలా ఇబ్బందులకు గురి అవుతు న్నారు బయో సీడ్స్ రైతులు పెట్టడం వలన 110 రోజులకు రావలసిన పంట 130 రోజులకు రావటం జరుగుతున్నది, ఒకపక్క అకాల వర్షాలు రావడం వలన రైతులు బెంబేలెత్తుతున్నారు మార్కెట్ ఇన్చార్జిల విషయంపై స్థానిక ఎమ్మెల్యే గారు జోక్యం చేసుకోవడం వలన గ్రామాలలో ఉ ద్రిక్తమైన పరిస్థితులు నెలకొన్నాయి మా అధికారి పార్టీ వారికి మార్కెట్ ఇన్చార్జి ఉండాలని స్వార్ధంతో వ్యవహరించడం ఎమ్మెల్యే తీరు సరి అయింది కాదని అన్నారు .అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టించ్చి పంట కోసుకున్న తర్వాత కల్లాల వద్దనే పడిగాపులు కాచుకోవాల్సి వస్తుందని రైతుల సమస్యలను వెంటనే పరిష్కరిం చాలని ఆయన కోరారు.రైతు సంఘం మండల కార్యదర్శి నరిగె యాదయ్య మాట్లాడుతూ మండల కేంద్రంలో దాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిం చిన కొనుగోలు చేయకపోవడం విడ్డూరంగా ఉ న్నదని అన్నారు .ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి సలగంజి కృష్ణ కుమార్, కట్ల యాదగిరి, యాస జనార్దన్ రెడ్డి, దొండ నరసయ్య, పాలకూర రఘుపతి, ఏనుగుల రాములు, గ్రామ మొదటి వార్డు సభ్యులు గాజుల లక్ష్మమ్మ, రైతులు గాజుల మల్లయ్య, పోలబోయిన సత్తయ్య, రావుల యాదయ్య, సలిగంజి నరసింహా, సలిగంజి



ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికులకు మద్దతు ప్రకటించిన టిఆర్పి నాయకులు





**యాదగిరిగుట్ట ఏప్రిల్ 26 (వార్త వేదిక సూర్య) :** తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో టిఆర్పి అధ్యక్షులు మల్లన్న గారి ఆదేశాల మేరకు ఆర్టీసీ కార్మికుల మూడవ రోజు సమ్మెకు మద్దతుగా ఈరోజు భారీ నిరసన ర్యాలీ నిర్వహించబడింది.ఈ సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి పసల ప్రసన్న మాట్లాడుతూ, ఆర్టీసీ కార్మికుల హక్కుల కోసం నర్సంపేటలో శంకర్ గౌడ్ అనే కార్మికుడు ఆత్మహత్య చేసుకోవడం అత్యంత దురదృష్టకరమని తెలిపారు. ఈ ఘటనకు నిరసనగా ఈరోజు భారీ ర్యాలీ లో పాల్గొన్నారు. శంకర్ గౌడ్ మరణం ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శ నమని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు.మరణించిన శంకర్ గౌడ్ కుటుంబానికి తక్షణ మే రూ.1 కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించి, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉ ద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరసన అనంతరం ఆర్టీసీ కార్మికుల కు మజ్జిగ పాకెట్స్ పంపిణి చేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో యాదాద్రి జిల్లా అధ్యక్షుడు కోమిరిశెట్టి నర్సిములు, బిక్కు నాయక్ జిల్లా నాయకులు మల్లే శం, మోత్కుపల్లి రఘు, పాంగల కిష్టయ్య,సుంకరి బాలరాజ్, పనగట్ల సుభాష్, కోడూరు కొమురయ్య, చంద్రమౌళి, కోడూరు ఆంజనేయులు, రాజనర్సయ్య, ఇటుక పల్లి శంకర్, గంధం నాగరాజు, తలారి రాజేష్, బాలకృష్ణ, దత్తాయపల్లి వెంకటయ్య, బన్సీ నాయక్, నవీన్ నాయక్, లక్ష్మాపూర్ మాజీ సర్పంచ్ ఆలేరు టౌన్ ప్రెసిడెంట్ చెక్క రవి, వైస్ ప్రెసిడెంట్ పరమేశ్వర్ గార్లు పాల్గొన్నారు.






మీ చిన్నారుల పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయాలనుకుంటున్నారా !
అయితే మా వార్తావేదిక సూర్య దినపత్రికలో కేవలం 1000 రూ॥లకే ప్రచురించబడును.
వివరాలకు సెల్: 9985389183
AD SIZE: 100 MM X 80 MM

పదవీ విరమణ శుభాకాంక్షలు



మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీసులో ఉద్యోగులు
ఏవరైనా రిటైర్డ్ అవుతున్నారా ! అయితే వారికి మీరు
శుభాకాంక్షలు తెలుపాలనుకుంటున్నారా
మా వార్త వేదిక సూర్య దినపత్రిక
ద్వారా తెలియజేయగలరు.
పూర్తి వివరాలకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
సెల్: 9985389183, 7386949183


Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305**, Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**